# ఆర్టికల్ 370 రద్దు సబబే



- రాజ్యాంగాన్ని అన్వయించేందుకు రాష్ట్ర అనుమతి దేనికి?
- ఒక్కసారి భారత యూనియన్‌లో విలీనం అయ్యాక
- జమ్ముకశ్మీర్‌కు అంతర్గత సార్వభౌమాధికారం ఉండదు
- రాజ్యాంగంలోని ఆర్టికల్ 370 తాత్కాలిక ఏర్పాటే
- రాష్ట్రపతికి దాన్ని ఎప్పుడైనా రద్దు చేసే హక్కు ఉంది
- ఆర్టికల్ 3 ప్రకారం ఒక ప్రాంతాన్ని కేంద్ర పాలిత ప్రాంతంగా ప్రకటించే హక్కు ప్రభుత్వానికి ఉంది
- ఐదుగురు సభ్యుల సుప్రీం రాజ్యాంగ ధర్మాసనం తీర్పు
- జమ్ముకశ్మీర్‌కు రాష్ట్ర హోదాను పునరుద్ధరించి
- వచ్చే సెప్టెంబరు 30 లోగా ఎన్నికలు జరపాలని ఆదేశం

**యదార్థవాది, న్యూఢిల్లీ, 11 డిసెంబర్ :** జమ్ముకశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించే 370 అధికరణను రద్దుచేస్తూ కేంద్రం తీసుకున్న నిర్ణయం

మిగతా 3లో

# నేటి నుంచే రైతుబంధు

- నిధుల విడుదలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలు
- ఈసారికి పెట్టుబడి సాయంగా పాత మొత్తమే.. 2 లక్షల మాఫీ కార్యాచరణకు నిర్దేశం



**యదార్థవాది, హైదరాబాద్, 11 డిసెంబర్ :** యాసంగి సీజన్‌కు సంబంధించి రైతుబంధు నిధులను రైతుల ఖాతాల్లో జమ చేసే ప్రక్రియను తక్షణమేప్రారంభించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఏ ఒక్క రైతుకూ ఇబ్బంది కలగకుండా మంగళవారం నుంచిపెట్టుబడి సాయం పంపిణీ చేయాలని సూచించారు. వ్యవసాయ శాఖపై సచివాలయంలో సోమవారం ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగానే రైతుబంధు పంపిణీపై ఆదేశాలిచ్చారు. ఇదే క్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించినట్లు రూ.2 లక్షల రుణమాఫీ పథకం అమలుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని అధికారులకు నిర్దేశించారు. ఈ సమీక్ష సుమారు మూడుగంటల పాటు జరిగింది. వ్యవసాయ, అనుబంధ శాఖల పనితీరు, చేపడుతున్న పథకాలు, రైతు సంక్షేమం, రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యతలను చర్చించారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, రెవెన్యూ మంత్రి

మిగతా 4లో

# డ్రగ్స్ కేసుల్లో ఎంతటి వారైనా వదలొద్దు



3లో

# టీఎస్‌పీఎస్సీ చైర్మన్ ఔట్

- పదవికి రాజీనామా చేసిన జనార్దన్‌రెడ్డి
- సీఎం రేవంత్‌ను కలిసిన వెంటనే రాజీనామా
- ఆమోదించిన గవర్నర్.. సీఎస్‌కు సమాచారం



2లో

# ప్రభుత్వం అందరికీ న్యాయం చేస్తుంది

- ఐ టి పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి డి శ్రీధర్ బాబు
- ప్రజాదర్బార్ లో వినతులు స్వీకరించిన మంత్రి
- దరఖాస్తులపై పూర్తి అడ్రస్, సెల్ ఫోన్ నంబర్, వివరాలు రాయాలని సూచించిన మంత్రి



**యదార్థవాది, హైదరాబాద్, 11 డిసెంబర్ :** మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో సోమవారం నిర్వహించిన ప్రజాదర్బార్ కు విజ్ఞాపన పత్రాలతో ప్రజలు భారీగా తరలివచ్చారు. ప్రజాదర్బార్ కు వచ్చిన ప్రజల

మిగతా 5లో

# కేంద్ర మంత్రి గడ్కరీతో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి భేటీ



**యదార్థవాది, హైదరాబాద్, 11 డిసెంబర్ :** రాష్ట్రంలోని 14 రహదారులకు జాతీయ రహదారుల హోదా ఇవ్వాలని కోరుతూ సోమవారం కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని న్యూఢిల్లీ లోని వారి నివాసంలో రాష్ట్ర రోడ్లు, భవనాల

మిగతా 5లో

# పంచాయతీ రాజ్ శాఖపై మంత్రి సీతక్క సమీక్ష



**యదార్థవాది, హైదరాబాద్, 11 డిసెంబర్ :** తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ & గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క సోమవారం శాఖ ఉన్నతాధికారులతో సమావేశమై శాఖ యొక్క

మిగతా 5లో

# నీటి పారుదల శాఖలో పనులు అత్యంత పారదర్శకంగా ఉండాలి

### మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**యదార్థవాది, హైదరాబాద్, 11 డిసెంబర్ :** తెలంగాణలో సాగు నీటి ప్రాజెక్టు పురోగతిపై జల సౌధా లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ప్రాజెక్టుల వారీగా సమీక్ష చేసారు. ప్రాజెక్టులకు

మిగతా 6లో

# దేశ అత్యున్నత న్యాయ స్థానం చారిత్రాత్మక తీర్పు ఇచ్చింది

### బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి



**యదార్థవాది, విజయవాడ, 11 డిసెంబర్ :** దేశ అత్యున్నత న్యాయ స్థానం చారిత్రాత్మక తీర్పు నిచ్చిందని బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి పేర్కొన్నారు. 370 అధికరణను పార్లమెంట్ లో రద్దు చేయడం జరిగింది. ఈ రోజు దేశ అత్యున్నత న్యాయ స్థానం 370 అధికరణను రద్దు పరచడాన్ని సమర్ధిస్తూ తీర్పు నిచ్చింది. ఈ రోజు చారిత్రాత్మక రోజుగా దేశ ప్రజలు భావించాలి. ద్వంద ప్రమాణాలకు బిజెపి వ్యతిరేకం ఒక దేశానికి ఇద్దరు ప్రధానులు, రెండు జాతీయ చిత్రాలు, రెండు జెండాలు వంటి వాటిని బిజెపి ఆది నుండి వ్యతిరేకిస్తున్న విషయం అందరికీ

మిగతా 7లో

# సింగరేణి ఎన్నికలకు అంతా సిద్ధం



**యదార్థవాది, హైదరాబాద్, 11 డిసెంబర్ :** సింగరేణిలో ఎన్నికల ప్రక్రియ ఎన్నో మలుపులు తిరిగి, చివరకు ఈనెల 27న సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలకు శ్రీకారం చుట్టారు. సింగరేణిలో మొదటి ధఫాగా రెండు సంవత్సరాల గుర్తింపు సంఘం హోదా ఉండగా, మధ్యంతరంలో నాలుగు సంవత్సరాల గుర్తింపు సంఘం హోదాకు అవకాశం ఇచ్చారు. ఇప్పటి వరకు సిం గరేణిలో 6 సార్లు గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగాయి. సింగరేణిలో 1998 సెప్టెంబర్ నెలలో మొదటి సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగాయి నాడు సింగరేణిలో 1 లక్ష 8వేల, 21 మంది కార్మిక ఓటర్లు ఉన్నారు. 2023 డిసెంబర్ 27న జరుగనున్న సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో కేవలం 39 వేల 500 మంది కార్మిక ఓటర్లు ఉన్నారు. 7 గుర్తింపు ఎన్నికల కాలంలో

మిగతా 7లో



యదార్థవాది, హైదరాబాద్, 11 డిసెంబర్: సోమాజిగూడ యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను పలువురు రాజకీయ నాయకులు, సినీ ప్రముఖులు పరామర్శిస్తున్నారు. సోమవారం సాయంత్రం కేసీఆర్‌ను సినీ నటుడు చిరంజీవి పరామర్శించారు. కేసీఆర్ ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. కేసీఆర్ త్వరగా కోలుకోవాలని చిరంజీవి ఆకాంక్షించారు. సోమవారం సాయంత్రం ఏపీ మాజీ సీఎం చంద్రబాబు, తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌తో పాటు పలువురు నాయకులు కేసీఆర్‌ను పరామర్శించారు. ఇవాళ మధ్యాహ్నం సినీ నటుడు ప్రకాశ్ రాజ్, మాజీ మంత్రులు గంగుల కమలాకర్, మల్లారెడ్డి, ఎంపీ మాలోత్ కవిత, ఎమ్మెల్సీలు మధుసూదన చారి, మాజీ ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర్ రెడ్డి, మోత్కుపల్లి నర్సింహులు, బీఆర్ఎస్ నాయకుడు చల్మడ లక్ష్మీ నరసింహారావు తదితరులు కేసీఆర్‌ను పరామర్శించారు.

# 20లోగా పోలీసుల బదిలీలు!

**అసెంబ్లీ సమావేశాలు ముగిశాక హెూంశాఖపై సమీక్ష**
**అధికారుల పనితీరుపై నివేదిక కోరిన సీఎం రేవంత్**



యదార్థవాది, హైదరాబాద్, 11 డిసెంబర్: ఈ నెల 20లోగా పోలీసు శాఖలో బదిలీలు ఉండవచ్చని తెలుస్తున్నది. ఈ నెల 20 తరువాత హెూంశాఖపై సీఎం రేవంత్‌రెడ్డి ఉన్నతస్థాయి సమీక్ష చేపట్టనున్నట్టు తెలిసింది. డీజీపీ ఆఫీసులోనే ఆయా విభాగాల ఏడీజీలు, ఉన్నతాధికారులతో సమావేశమవుతారు. గురువారం నుంచి పునఃప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాలు ముగిసిన తరువాత పోలీసు శాఖపై సమీక్ష ఉంటుందని చెప్తున్నారు. ఆయా విభాగాల పనితీరు, అధికారుల పనితనంపై డీజీపీ రవిగుప్తా, ఇంటెలిజెన్స్ ఏడీజీ శివధర్‌రెడ్డిని సీఎం స్పష్టమైన నివేదిక కోరినట్టు సమాచారం. హెూంశాఖను తన వద్దనే పెట్టుకున్న సీఎం.. కీలకమైన పోస్టుల ప్రక్షాళణ దిశగా అడుగులు వేస్తారన్న చర్చ మొదలైంది. ఈ నెల 20లోపే ఉన్నతాధికారుల బదిలీలు ఉంటాయని పోలీసులు భావిస్తున్నారు. అగ్నిమాపక విభాగాన్ని సైతం మరింత పటిష్ఠంగాగా తీర్చిదిద్దేందుకు సీఎం పూర్తిస్థాయిలో సమీక్ష చేపట్టనున్నట్టు తెలిసింది. హెూంశాఖపై సమీక్షలో ఎలాం టి నిర్ణయాలు తీసుకుంటారు? ఎంతమంది అధికారులకు స్థానచలనం కల్పిస్తారు? శాంతిభద్రతలపై ఎలాంటి ఆదేశాలు ఇస్తారనే దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొన్నది.

## ప్రజాదర్బార్.. ఇకమీదట ప్రజావాణి

- మంగళ, శుక్రవారాల్లో నిర్వహించేందుకు సీఎం ఆదేశం..
- ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహణ
- శాఖలపై సీఎం వరుస సమీక్షలు
- ప్రజా దర్బార్‌లో వినతులు స్వీకరించిన
- ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు



యదార్థవాది, హైదరాబాద్, 11 డిసెంబర్ : కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే.. ప్రజా పాలన అందించే లక్ష్యంతో చేపట్టిన ప్రజా దర్బార్‌ను ఇకపై ప్రజావాణిగా పిలవాలని సీఎం రేవంత్ ఆదేశించారు. వారంలో రెండు రోజులు.. ప్రతి మంగళ, శుక్రవారాల్లో నిర్వహించాలని సూచించారు. జ్యోతిబా పూలే ప్రజా భవన్‌లో ప్రజావాణికి వేళలను కూడా నిర్దేశించారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వ హించాలని పేర్కొన్నారు. ఉదయం 10 గంటలలోపు చేరుకున్నవారికి అవకాశం ఇవ్వాలన్నారు. వికలాంగులు, మహిళలకు ప్రత్యేక క్యూల ఏర్పాటు, ప్రజల సౌకర్యార్థం తాగు నీరు, ఇతర సౌకర్యాలను కల్పించాలని సీఎం ఆదేశించారు. కాగా, రేవంత్‌రెడ్డి సోమవారం సచివాలయంలో బిజీబిజీగా గడిపారు. పలు శాఖలపై సమీక్షలు నిర్వహించారు. మధ్యాహ్నం సమయంలో వచ్చిన ఆయన రాత్రి 7 గంటల వరకు అక్కడే ఉన్నారు. సమీక్షల విరామంలో.. తనను కలిసేందుకు వచ్చిన పలువురు ప్రముఖులు, అధికారులతో ముచ్చటించారు.



యదార్థవాది, హైదరాబాద్, 11 డిసెంబర్: వరుస రివ్యూలతో సెక్రటేరియట్లో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి బిజీబిజీగా ఉన్నారు. ఉద్యోగాల భర్తీపై సీఎం రేవంత్ రివ్యూ చేశారు. పూర్తి వివరాలతో రావాలని టీఎస్పీఎస్సీ అధికారులను సీఎం ఆదేశించారు. తెలంగాణ రాష్ట్రం వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు టీఎస్పీఎస్సీ భర్తీ చేసిన ఉద్యోగాల వివరాలు, నోటిఫికేషన్ల వివరాలతో రావాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. రైతు భరోసా పథకంపై కూడా సీఎం సమీక్ష సమావేశం నిర్వహించారు. సెక్రటేరియట్‌లో వ్యవసాయ శాఖ అధికారులతో సీఎం రేవంత్ సమిక్ష నిర్వహించారు.

ఈ సమావేశానికి మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, అధికారులు హాజరయ్యారు. సచివాలయంలో మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రం అధికారులతో.. ఎక్సైజ్ శాఖ అధికారులతో సీఎం ఉన్నత స్థాయి సమిక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి జూపల్లి కృష్ణారావు , ఎక్సైజ్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# ప్రజావాణి సమస్యలకు సత్వర పరిష్కార మార్గం చూపాలి

- జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా

యదార్థవాది, జగిత్యాల, 11 డిసెంబర్: ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలకు అధిక ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులకు సత్వరమే పరిష్కార మార్గం చూపాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్లు బి.ఎస్. లత, దివాకర లతో కలిసి జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిబంధనల మేరకు ప్రజావాణి ఇన్నిరోజులు నిర్వహించబడలేదని, ఎన్నికలు పూర్తి అయినందున ప్రజావాణి నిర్వస్తున్నామని కలెక్టర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయప్రయాలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 25 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి.ఎస్. లత, దివాకర, కోరుట్ల, మెట్ పల్లి ఆర్డిఒలు, రాజేశ్వర్, మధు, కలెక్టరేట్ ఏ.ఓ. హన్మంతరావు,వివిధ జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పరిశ్రమ కూలీలకు అన్నదానం

- అన్నదానం చేసిన కాంగ్రెస్ నేత ఏనుగుల రాజన్న



యదార్థవాది, జగిత్యాల, 11 డిసెంబర్: :కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే రెండు గ్యారంటీలను అమలు చేసినందుకు సంతోషిస్తూ జగిత్యాల పట్టణానికి చెందిన కాంగ్రెసు నాయకుడు ఏనుగుల రాజన్న సోమవారం అన్నదానం చేశారు. ముఖ్యమంత్రి గా రేవంత్ రెడ్డి ప్రమాణస్వీకారం చేసిన రెండు రోజుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ 10 లక్షలకు పెంపు చేశారని అందుకు కృతజ్ఞతగా జగిత్యాల పట్టణంలోని ఓ పరిశ్రమలో పనిచేస్తున్న ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన కార్మికులకు ఏనుగుల రాజన్న పుట్టినరోజు సందర్భంగా బిర్యానీతో కూడిన అన్నదానం చేసి కాంగ్రెస్ ప్రభుత్వంపై తనకున్న అభిమానాన్ని చాటుకున్నారు.

ఈసందర్భంగా రాజన్నను జగిత్యాల జిల్లా సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు ఎన్నలీ కిషన్ రెడ్డి, కాంగ్రెసు నాయకులు గోల్ల తిరుపతి, వంగల అమర్,మ్యాన మహేష్, గాదే శంకర్, చల్ల తిరుపతిలు అభినందించారు. కార్యక్రమంలో గంగం గంగారెడ్డి, కల్లెడ తిరుపతి, రాహుల్, ఆకాష్, బన్సీలాల్, బాబు, సురేష్, రతన్ బాయ్, తదితరులు పాల్గొన్నారు.

# టీఎస్‌పీఎస్సీ చైర్మన్ ఔట్

- పదవికి రాజీనామా చేసిన జనార్దన్‌రెడ్డి
- సీఎం రేవంత్‌ను కలిసిన వెంటనే రాజీనామా
- ఆమోదించిన గవర్నర్.. సీఎస్‌కు సమాచారం



యదార్థవాది, హైదరాబాద్, 11 డిసెంబర్ : రాష్ట్రంలో ప్రభుత్వం మారిన నేపథ్యంలో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) చైర్మన్ జనార్దన్‌రెడ్డి తన పదవికి రాజీనామా చేశారు. సోమవారం సాయంత్రం ఆయన తన రాజీనామాను రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందర రాజన్‌కు సమర్పించారు. గవర్నర్ వెంటనే ఆయన రాజీనామాను ఆమో దించి.. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి సమాచారమిచ్చారు. సోమవారం సాయం త్రం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసిన జనార్దన్‌రెడ్డి ఆ వెంటనే రాజీనామా నిర్ణయం తీసుకున్నారు. టీఎస్‌పీఎస్సీ చైర్మన్‌గా జనార్దన్‌రెడ్డి 2021 మే 21న నియమితుడయ్యారు. ఈ పోస్టులో 62 ఏళ్ల నిండే వరకు, లేదా ఆరేళ్లపాటు కొనసాగడానికి అవకాశం ఉంటుంది. అయితే.. రాష్ట్రంలో మారిన పరిస్థితుల్లో ఆయన అర్ధంతరంగా వైదొలగారు. కాగా, కమిషన్ చైర్మన్ రాజీనామా చేసినా.. సభ్యులు బండి లింగారెడ్డి, కోట్ల అరుణకుమారి, సుమిత్ర ఆనంద్, కారం రవీందర్‌రెడ్డి, ఆర్.సత్యనారాయణ మాత్రం ఇంకా కొనసాగుతున్నారు. చైర్మన్‌తోపాటు ఇతర సభ్యులను గత బీఆర్ఎస్ ప్రభుత్వం నియమించిన విషయం తెలిసిందే. అయితే వీరి నియామకం సమయంలోనే పలు విమర్శలు వచ్చాయి. సభ్యులుగా నియమించిన వారిలో రాజకీయ నేతలు, ఉద్యోగాల నుంచి రిటైరయిన వారు ఉండడంతో పలు అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. కానీ, అప్పటి ప్రభుత్వం వాటిని పట్టించుకోలేదు. అయితే వివిధ ఉద్యోగాల నియామక పరీక్షలకు సంబంధించిన పరీక్ష పేపర్లు లీక్ కావడం, పరీక్షలు రద్దు కావడం వంటి పరిణామాలతో టీఎస్‌పీఎస్సీపై తీవ్ర విమర్శలు వచ్చిన విషయం తెలిసిందే.

### గ్రూప్ పరీక్షల లీకేజీలు, రద్దుతో..

వివిధ ప్రభుత్వ శాఖల్లో పోస్టుల భర్తీలో భాగంగా గత ప్రభుత్వం సుమారు 25 వేల ఉద్యోగాలకు ఎంపిక బాధ్యతలను టీఎస్‌పీఎస్సీకి అప్పగించింది. ఇందులో భాగంగా గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3, గ్రూప్-4 పోస్టుల భర్తీకి నోటిఫికషన్లు జారీ చేశారు. గ్రూపులే కాకుండా మరికొన్ని ఇతర పోస్టులకు సంబంధించిన నోటిఫికేషన్లను కూడా విడుదల చేశారు. అయితే గ్రూప్-1 పోస్టుల భర్తీకోసం నిర్వహించిన ప్రిలిమినరీ పరీక్ష పేపర్ లీక్ అయింది. దీంతో ఆ పరీక్షను రద్దు చేశారు. పేపర్ లీకేజీ అంశం రాష్ట్రంలో సంచలనం సృష్టించింది. ఈ కేసులో 100 మందికి పైగా నిందితులు అరెస్టయ్యారు. ఈ లీకేజీ వ్యవహారం గ్రూప్-1 పరీక్షకు మాత్రమే పరిమితం కాకుండా ఇతర పోస్టులపై కూడా పడింది. ఫలితంగా మరిన్ని పోస్టుల పరీక్షలనూ రద్దు చేయాల్సి వచ్చింది. రద్దయిన గ్రూప్-1 పోస్టుల ప్రిలిమినరీ పరీక్షను రెండోసారి నిర్వహించగా.. ఈసారి దానిని హైకోర్టు రద్దు చేసింది. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఇలా గ్రూప్-1 పోస్టుల భర్తీ విషయం సందిగ్ధంలో పడింది. మరోవైపు గ్రూప్-2 పోస్టులకు నిర్వహించాల్సిన పరీక్షలు అంతకుముందే రద్దయ్యాయి. ఇక గ్రూప్-4 పోస్టుల భర్తీకి సంబంధించి పరీక్షలు నిర్వహించినా.. ఫలితాలను మాత్రం ఇంకా ప్రకటించలేదు. కాగా, గ్రూప్-3 పోస్టుల భర్తీకి పరీక్షల తేదీలనే ప్రకటించలేదు. ఇలా గ్రూప్ పోస్టులే కాకుండా.. ఇతర పోస్టులకు సంబంధించిన నియామక ప్రక్రియ కూడా మధ్యలోనే నిలిచిపోయింది. మరోవైపు రాష్ట్రంలో ప్రభుత్వం మారిపో యింది. ప్రస్తుతం ఉన్న టీఎస్‌పీఎస్సీ పాలకమండలిపై గతంలో ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ తీవ్ర విమర్శలు చేసింది. తాము అధికారంలోకి వస్తే.. టీఎస్‌పీఎస్సీని పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేస్తామని ప్రకటించింది. చైర్మన్ జనార్దన్‌రెడ్డి రాజీనామాతో కాంగ్రెస్ నేతలు చెప్పిన దిశగానే ప్రభుత్వం అడుగులు పడుతున్నట్లు కనిపిస్తోంది.

### నేడు సభ్యుల రాజీనామా ?

టీఎస్‌పీఎస్సీ సభ్యులుగా కొనసాగుతున్నవారు కూడా మంగళవారం రాజీనామా చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇందుకు సంబంధించి వారంతా ఇప్పటికే ఒక నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. మంగళవారం ఉదయం రాష్ట్ర గవర్నర్‌ను కలిసి తమ రాజీనామా లేఖలను అందిం చాలని వారు భావిస్తున్నట్టు తెలిసింది. ఒకవేళ సభ్యులు రాజీనామా చేయకపోతే.. ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుం దనేది ఆసక్తికరంగా మారింది. ఉద్యోగాల నియామకాలకు ప్రభుత్వం రీషెడ్యూల్ జారీ చేసే అవకాశమున్నట్లు తెలుస్తోంది. వివిధ గ్రూపు పోస్టులతో పా టు, ఇతర పోస్టులకు సంబంధించి కూడా కొత్తగా నోటిఫికేషన్లు జారీ చేసే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోంది. అయితే.. ఇప్ప టికే నోటిఫికేషన్లు జారీ చేసిన పోస్టులకు అదనంగా మరికొన్ని కొత్త పోస్టులను కలిపి నోటిఫికేషన్లను జారీ చేయాలా? లేక పాతవాటిని రద్దు చేసి, పూర్తిగా కొత్త నోటిఫికేషన్లు ఇవ్వాలా? అనే విషయంపై చర్చ జరుగుతోంది. పాత వాటిని రద్దు చేసి, కొత్త నోటిఫికేషన్లు జారీ చేస్తే న్యాయప రమైన ఇబ్బందులేమైనా ఎదురవుతాయా? అనే విషయంపై కూడా ప్రభుత్వం దృష్టి పెట్టినట్లు సమాచారం. ఇదిలా ఉండగా.. గతంలో జారీ చేసిన నోటిఫికేషన్ పోస్టులకు సంబంధించి ఇప్పటికే కొన్ని పరీక్షలు నిర్వహించిన నేపథ్యంలో వాటి విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకుంటారన్నది తెలియాల్సి ఉంది.



యదార్థవాది, అమరావతి, 11 డిసెంబర్: ఆర్టికల్ 370 రద్దుపై సుప్రీం కోర్టు తీర్పు చారిత్రాత్మకమని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వ్యాఖ్యానించారు. సోమవారం నాడు జనసేన పార్టీ కార్యాలయంలో పవన్ మీడియాతో మాట్లాడుతూ.."జమ్ము - కశ్మీర్‌ను భారతదేశంలో సంపూర్ణంగా విలీనం చేయాలని భారత్ ప్రజలందరు కలలుగన్నారు. సుప్రీం కోర్టు వెలువరించిన తీర్పు మరో విజయంగా జనసేన భావిస్తోంది. దేశ ప్రజలందరూ సంతోషంగా వేడుకలు జరుపుకొనే మధుర క్షణాలు ఇవి. భారత ప్రభుత్వం ఆర్టికల్ 370 రద్దు చేస్తూ చేసిన నిర్ణయాన్ని సుప్రీంకోర్టు ఏకగ్రీవంగా సమర్ధిస్తుంది. సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు పట్ల జనసేన హర్షాతిరేకం వ్యక్తం చేస్తోంది. సుప్రీం కోర్టు ఈ తీర్పు ద్వారా ఈ రద్దు రాజ్యాంగపరంగా చెల్లుబాటేనని ధ్రువీకరించింది. ఈ నిర్ణయం దేశ సమగ్ర ఐక్యత, పురోగతికి ఒక ముఖ్యమైన పరిణామం. అతి పెద్ద లౌకిక దేశమైన భారత్ సాధించిన విజయంగా దీనిని జనసేన పరిగణిస్తోంది" అని పవన్ కళ్యాణ్ తెలిపారు.

## సార్ మీ వెంటే మేము

**- ఎడమకంటి రవి**



యదార్థవాది, దోర్నకల్ డిసెంబర్ 11 : దోర్నకల్ నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ శాసనసభ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిచి అసెంబ్లీలో ప్రమాణస్వీకారం అనంతరం తొలిసారిగా నియోజకవర్గానికి విచ్చేసిన సందర్భంగా డోర్నకల్ మున్సిపల్ కౌన్సిలర్ శీలం భాగ్యలక్ష్మి శ్రీనివాస్, ఎడమకంటి రవి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం మిచ్చి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఎమ్మెల్యే రామచంద్రనాయక్ తో కలిసి డోర్నకల్ అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు.

## మిచౌంగ్ తుఫాన్ కు నష్టపోయిన రైతుల్ని ఆదుకోవాలి

**- మాజీ జడ్పీటీసీ పాల్వంచ దుర్గ**




యదార్థవాది, మణుగూరు డిసెంబర్ 11: పినపాక నియోజకవర్గంలో మిచౌంగ్ తుఫాన్ వలన నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం ఇవ్వాలని ప్రతి మండల కేంద్రంలో ధాన్య నిల్వ చేయడానికి గోడౌన్ నిర్మించాలని మణుగూరు మాజీ జడ్పీటీసీ పాల్వంచ దుర్గా భద్రాచలం రెవిన్యూ డివిజన్ అధికారికి వినతి పత్రాన్ని అందజేశారు. ఇటీవల మిచౌంగ్ తుఫాన్ వలన చేతికి వచ్చిన మిర్చి, పత్తి, వరి పంటలు పినపాక నియోజకవర్గ రైతుల ఆదాయనికి గండి పడినట్టు ఐందని, ధాన్యం తడిసి కల్లాల్లో మొలకలు ఏత్తే పరిస్థితికి వచ్చింది.పినపాక నియోజక వర్గం లో ఉన్నటువంటి అన్ని మండలంలో బూర్గంపహాడ్ అశ్వాపురం, మణుగూరు పినపాక కరకగూడెం ఆళ్లపల్లి గుండాల మండలాల్లో రైతులను వెంటనే నష్టపరిహారం చెల్లించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే అని పాల్వంచ దుర్గ అన్నారు. విపత్తులు వచ్చినా ప్రతిసారి రైతులు నష్టపోతూనే ఉన్నారు అని కాబట్టి ఇకనైనా గత ప్రభుత్వాలు చేసిన పనులు చేయకుండా ప్రభుత్వం వెంటనే అన్ని మండల కేంద్రాలలో గోడౌన్లు నిర్మించి నష్ట నివారణ చర్యలు చేపట్టాలి అని డివిజనల్ రెవిన్యూ అధికారిని కోరారు.

సెప్టెంబరు 30లోగా ఎన్నికలు జరిపించాలని ఆదేశించింది. ఒక్కసారి భారత యూని యన్‌లో విలీనం అయిన తర్వాత (1949, నవంబరు 25న) జమ్ముకశ్మీర్‌కు అంతర్గత సార్వభౌమాధికారం లేదని.. అక్కడ భారత రాజ్యాంగాన్ని అన్వయించేందుకు ఆ రాష్ట్ర ప్రభుత్వం అనుమతి అవసరం లేదని జస్టిస్ చంద్రచూడ్, జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్, జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ సూర్యకాంత్‌లతో కూడిన బెంచ్ ఏకగ్రీవంగా అభిప్రాయపడింది. లద్ధాఖ్‌ను కేంద్ర పాలిత ప్రాంతంగా ప్రకటించడాన్ని సమర్థించింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ప్రకారం ఒక ప్రాంతాన్ని కేంద్ర పాలిత ప్రాంతంగా ప్రకటించే హక్కు భారత ప్రభుత్వానికి ఉన్నదని పేర్కొంది. జమ్ముకశ్మీర్‌కు రాష్ట్రహోదాను వీలైనంత త్వరగా పునరుద్ధరిం చాలని ఆదేశించింది. అలాగే.. జమ్ముకశ్మీర్ శాసనసభకు 2024 సెప్టెంబర్ 30 లోపు ఎన్నికలు నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని ఎన్నికల కమిషన్‌ను ఆదేశించింది. ఆర్టికల్ 370 రద్దు రాజ్యాంగబద్ధతను సవాలు చేస్తూ దాఖలైన 23 పిటిషన్లను సుప్రీం తోసిపుచ్చింది. ఆ పిటిషన్లపై 16 రోజులపాటు విచారణ జరిపి ఈ ఏడాది సెప్టెంబరు 5న రిజర్వ్ చేసిన తీర్పును సోమవారం వెలువరించింది. జమ్ముకశ్మీర్ మాజీ పాలకుడు మహారాజా హరిసింగ్ రాష్ట్రానికి సార్వభౌమాధికారం ఉంటుందని ప్రకటిం చినప్పటికీ.. ఆయన వారసుడు కరణ్ సింగ్ తమ రాష్ట్రంలో భారత రాజ్యాంగమే వర్తిస్తుందని మరో ప్రకటన చేశారని కోర్టు గుర్తుచేసింది. జమ్ముకశ్మీర్ భారత దేశంలో అంతర్భాగమని రాజ్యాంగంలోని సెక్షన్ 3 ప్రకటించినందువల్ల ఆ విషయంలో ఎలాంటి వివాదం లేదని నిర్ధారించింది. జమ్ముకశ్మీర్‌ను రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా ప్రకటిస్తూ చేసిన చట్టం చట్టబద్ధతపై నిర్ణయించేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. త్వరలో జమ్ముకశ్మీర్‌కు రాష్ట్ర హోదా కల్పిస్తామని, తాత్కాలికంగానే కేంద్ర పాలిత ప్రాంతంగా పరిగణిస్తున్నామని కేంద్రం తరఫున వాదనలు వినిపించిన సోలిసిటర్ జనరల్ తుషార్ మెహతా చెప్పడంతో ఆ అంశాన్ని పక్కకు పెట్టాలని నిర్ణయించింది.

### ఏకగ్రీవమేగానీ.. మూడు తీర్పులు!

ఆర్టికల్ 370 రద్దును ధర్మాసనం ఏకగ్రీవంగా ఆమోదించినప్పటికీ ఐదుగురు సభ్యుల ధర్మాసనం మూడు తీర్పులు వెలువరించడం గమనార్హం. జస్టిస్ ఎస్ కౌల్ విడిగా ఒక తీర్పు రాయగా... జస్టిస్ చంద్రచూడ్, జస్టిస్ గవాయి, జస్టిస్ సూర్యకాంత్ ఒకే తీర్పును వెలువరించారు. ఈ రెండు తీర్పులనూ ఆమోదిస్తూ జస్టిస్ సంజీవ్ ఖన్నా మరో తీర్పు రాశారు. ముగ్గురు న్యాయమూర్తుల తరఫున తీర్పు రాసిన చీఫ్ జస్టిస్ చంద్రచూడ్.. ఆర్టికల్ 370 ఒక తాత్కాలిక ఏర్పాటేనని, దాన్ని ఎప్పుడైనా రద్దు చేస్తూ నోటిఫికేషన్ ఇచ్చే హక్కు రాష్ట్రపతికి ఉందని గుర్తుచేశారు. దానికి రాష్ట్ర ప్రభుత్వ సమ్మతి, సిఫారసు అవసరం లేదని స్పష్టం చేశారు. ఆర్టికల్ 370ని రద్దుచేస్తూ 2019లో రాష్ట్రపతి ఇచ్చిన ఉత్తర్వుల వెనుక దురుద్దేశం ఉందనడానికి ఎలాంటి ప్రాథమిక ఆధారాలూ లేవని పేర్కొన్నారు.

ఏవో కొన్ని తేడాలతో దేశంలోని అన్ని రాష్ట్రాలకూ శాసన, కార్యనిర్వాహక అధికారాలు ఉన్నాయని.. ఆయా రాష్ట్రాలకు మాత్రమే ప్రత్యేకమైన పరిస్థితులను బట్టి రాజ్యాంగం వాటికోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసిందని.. రాజ్యాంగంలోని 371 ఏ నుంచి 371 జే వరకూ ఉన్న అధికరణలన్నీ అలాంటి ప్రత్యేక ఏర్పాట్లకు సంబంధించినవేనని గుర్తుచేశారు. జమ్ముకశ్మీర్‌కు కూడా అలాంటి ప్రత్యేక ఏర్పాట్లు ఆర్టికల్ 370 ద్వారా సమకూరాయని పేర్కొన్నారు. ఇది అసౌష్టవ సమాఖ్య విధాన లక్షణమే తప్ప సదరు ప్రత్యేక ఏర్పాట్ల కారణంగా జమ్ముకశ్మీర్‌కు అంతర్గత సార్వభౌమాధికారం లభించదని స్పష్టం చేశారు.

అలా కాక.. జమ్ముకశ్మీర్‌కు ఆర్టికల్ 370 కారణంగా సార్వభౌమాధికారం లభిస్తుందన్న వాదనను ఒప్పుకోవాలంటే, రాజ్యాంగం ద్వారా కొన్ని ప్రత్యేక ఏర్పాట్లు పొందిన రాష్ట్రాలకు కూడా అదే సార్వభౌమాధికారం ఉంటుందని భావించాలని పేర్కొన్నారు. హక్కుల విషయంలో జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేకత ఏమీ లేదని.. దేశంలోని ఇతర రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలతో అది కూడా సమానమేనని, జమ్మూకశ్మీర్ భారత్‌లో అంతర్భాగమేనని చంద్రచూడ్ తన తీర్పులో తేల్చిచెప్పారు.

జీవితంలో ముందుకు సాగడానికి కశ్మీరీల గాయాలను మాన్పి సాంత్వన చేకూర్చాల్సిన అవసరం ఉంది. కాబట్టి వారి జ్ఞాపకాలు మరుగున పడకముందే, నిర్ణీత కాలపరిమితితో కూడిన సత్యశోధన, సమన్వయ కమిషన్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. ఇప్పటికే అక్కడ (జమ్ముకశ్మీర్‌లో) ఒక తరం యువత మొత్తం అపనమ్మకంతో పెరిగారు. వారికి కలిగిన నష్టాన్ని పూడ్చాల్సిన బాధ్యత మన మీద ఉంది.

**-జస్టిస్ ఎస్‌కే కౌల్**

### తీర్పుతో ఏకీభవించడం లేదు

ఆర్టికల్ 370 రద్దుపై సుప్రీంకోర్టు తీర్పుతో కాంగ్రెస్ ఏకీభవిం చలేదు. ఆ ప్రాంతానికి ఉన్న ప్రత్యేక ప్రతిపత్తిని గౌరవించాలని తెలిపింది. దీనిపై ఆ పార్టీ సీనియర్ నాయకుడు చిదంబరం మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పుపై గౌరవ పూర్వక అనంగీకారం తెలుపుతున్నామని చెప్పారు. భారత రాజ్యాంగం ప్రకారం సవరించే వరకు 370 అధికరణాన్ని గౌరవించాల్సి ఉందంటూ గతంలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ తీర్మానించిందన్నారు.

### మా పోరాటం కొనసాగుతుంది..

సుప్రీం కోర్టు తీర్పు నిరాశపరిచింది.. అయినా మేం నిరుత్సాహపడట్లేదు. ఆర్టికల్ 370 రద్దు చేయడానికి బీజేపీకి దశాబ్దాలు పట్టింది. మేం సుదీర్ఘ పోరాటానికి సిద్ధమవుతున్నాం.

**- ఒమర్ అబ్దుల్లా**

### సుప్రీం తీర్పు విచారకరం..

సుప్రీంకోర్టు తీర్పు దురదృష్టకరం.. దీనిపై జమ్మూ కశ్మీర్ ప్రజలు సంతోషంగా లేరు. మా ఆశలు అడియాశలయ్యాయి.

**- గులాంనబీ ఆజాద్**

### ఇది మరణ శాసనమే..

పార్లమెంట్‌లో రాజ్యాంగ విరుద్ధంగా తీసుకున్న నిర్ణయం.. ఇప్పుడు చట్టబద్ధమైందిగా ప్రకటించారు. ఇది జమ్మూకశ్మీర్‌కే కాకుండా భారతదేశం అనే భావనకే మరణ శిక్ష వంటింది.

**- మెహబూబా ముఫ్తీ**

### ఐరాస తీర్మానాలకు విరుద్ధం

ఆర్టికల్ 370 రద్దుపై భారత సుప్రీంకోర్టు తీర్పునకు ఎలాంటి చట్టబద్ధమైన విలువ లేదు. భారతప్రభుత్వ ఏకపక్ష చర్యను అంతర్జాతీయ చట్టాలు గుర్తించబోవు. ఐరాస తీర్మానాల ప్రకారం కశ్మీరీ ప్రజలు స్వతంత్ర ప్రతిపత్తి కలిగి ఉన్నారు. ఆ హక్కును వారి నుంచి ఎవరూ విడదీయలేరు.

---

చర్యలు తీసుకుంటానని ధర్మపురి శాసన సభ్యులు అల్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. సోమవారం రోజున ధర్మపురి ప్రయాణ ప్రాంగణం ఆవరణలో మహాలక్ష్మి, చేయూత కార్యక్రమాలను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రభుత్వ పథకాలను ప్రతీ ఒక్కరికీ అందేలా అమలు పరచాలని అన్నారు. మహిళలకు ఇబ్బంది కలుగకుండా ఆర్టీసి బస్సులు ఎక్కువ సంఖ్యలో రద్దీ ఉన్న ప్రాంతాల్లో నడిపించాలని అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేయనున్న సందర్భంలో రెండు గ్యారంటీ లను ప్రకటించి అమలు చేస్తున్నదని, అందులో భాగంగా మహిళలు ఉచిత రవాణా, రాజీవ్ ఆరోగ్య శ్రీ లో 10 లక్షల వరకు వైద్య సేవలు పెంచడం జరిగిందని తెలిపారు. నియోజక వర్గం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తానని తెలిపారు. ప్రతీ మహిళా, ప్రతీ లబ్దిదారులు ఈ కార్యక్రమాలను సద్వినియోగ పరచుకోవాలని అన్నారు. అనంతరం జీరో టికెట్, రాజీవ్ ఆరోగ్య



శ్రీ పోస్టర్ లను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. అనంతరం ఆర్టీసి బస్సుల్లో మహిళలకు జీరో టికెట్ లను అందించి, బస్సులో కొంత దూరం ప్రయాణం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ నాగలక్ష్మి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ లక్ష్మి నారాయణ, జిల్లా పంచాయతీ అధికారి దేవారాజ్, ఆర్టీసి డిపో మేనేజర్ సునీత, అదనపు డిఎంహెచ్ఓ శ్రీనివాస్, మునిసిపల్ కమిషనర్ రమేష్, ఎంపిడిఒ లు, సర్పంచులు,ఆశ, ఎఎన్ఎం లు, తదితరులు పాల్గొన్నారు.



**యదార్థవాది,అమరావతి, 11 డిసెంబర్:** తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళవారం తమిళనాడులోని పెరంబదూర్ వెళ్లనున్నారు. ఈమేరకు పార్టీ అధిష్ఠానం ఓ లేఖను విడుదల చేసింది. పెరంబదూర్‌లోని రామానుజాచార్యులు దేవాలయానికి చంద్రబాబు దంపతులు వెళ్లనున్నారు. దర్శనం అనంతరం చెన్నై నుంచి నేరుగా గన్నవరం ఎయిర్ పోర్ట్‌కు చంద్రబాబు రానున్నారు. బుధవారం నుంచి మూడు రోజులు పాటు పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీకి సంబంధించిన చర్చలపై చంద్రబాబు పాల్గొంటారని సమాచారం.

# వెల్ఫేర్ హాస్టళ్లలో ఉండే విద్యార్థులకు సదుపాయాలు కల్పించాలి

- జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా

**యదార్థవాది, జగిత్యాల, 11 డిసెంబర్:** శీతాకాలంలో వచ్చే చల్లని ఈదురుగాలులను దృష్టిలో ఉంచుకొని వెల్ఫేర్ హాస్టళ్లలో ఉండే విద్యార్థులకు కనీస సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని ఆడిటోరియంలో శీతాకాలం లో వచ్చే కోల్డ్ వేవ్ పై జిల్లా అధి కారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వెల్ఫేర్ హాస్టల్ లో ఉండే పిల్లలకు చల్లని నీరు కు బదులు వేడి నీటిని ఇవ్వాలని, అలాగే బ్లాంకెట్లు, దుప్పట్లు, స్వెటర్లు ఉన్నాయో లేదో నిర్ధారించుకొని ఒకవేళ లేనట్లయితే వెంటనే పంపిణీ చేయుటకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఏ ఏ వెల్ఫేర్ హాస్టళ్ళలో ఇప్పటివరకు ఎంతమంది పిల్లలకు పంపిణీ చేయడం జరిగింది, ఇంకా ఎంతమందికి చేయాల్సి ఉందని, అలాగే కిటికీలు సరిగా ఉన్నాయా లేదా, విరిగిపోయి ఉన్నాయా అధికారులను అడిగి తెలుసుకున్నా రు. హాస్టళ్లలో ఉండే పిల్లల అవసరాలు తెలుసుకునేందుకు వీలుగా అధికారులను కేటాయించాలని, వారు ఒకరోజు రాత్రి పిల్లలతో పాటు హాస్టల్ లో ఉండి పిల్లలకు కావలసిన వసతులు తెలుసుకొని వాటిని కల్పించే విధంగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. అదే విధంగా ప్రతీ పిల్లల దగ్గర బ్లాంకెట్లు, దుప్పట్లు, స్వెటర్లు ఉన్నాయో తెలుసుకునేందుకు వీలుగా ఉదయం 8 గంటల లోపు వెళ్లి చెక్ చేయాలని, అలాగే వారు ఏమి తింటున్నారు, ఆహారం నాణ్యతను పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు. వెల్ఫేర్ స్కూల్స్ లో చదివే పిల్లలు కొందరు మధ్యాహ్నం బయటకు వచ్చేస్తున్నారని, ఎందుకు వస్తున్నారు? వారికి ఏమైనా ఆరోగ్య సమస్యలు



ఉన్నాయా? లేదా చదువు సమస్య ఉన్నదా? ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. బయోమెట్రిక్ విధానం ఉదయం మాత్రమే కాకుండా మధ్యాహ్నం కూడా ఏర్పాటు చేసే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. మినట్ టు మినట్ తమకు అప్ డేట్ రావాలని, బడ్జెట్ కి సంబంధించిన సమస్యలు ఏమైనా ఉండే తమను సంప్రదించాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి.ఎస్. లత, దివాకర, కోరుట్ల, మెట్ పల్లి ఆర్డిఒలు, రాజేశ్వర్, మధు, కలెక్టరేట్ ఏ.ఓ. హన్మంతరావు, వివిధ జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్‌రాజ్




**యదార్థవాది,భువనగిరి అర్బన్, 11 డిసెంబర్ :** అర్హులందరికీ ఓటు హక్కు కల్పించాలని, ఆ ఓటరు జాబితాను పకడ్బందీగా రూపొందించాలని రాష్ట్ర ఎన్నికల ప్రధా న అధికారి వికాస్‌రాజ్ అధికారులను అదేశించారు. హైదరాబాద్ నుంచి సోమవారం ఆయన వీడియో కాన్ఫరెన్స్‌లో ఓటరు ధ్రువీకరణ, ఓటరు జాబితా తయారీ, తదితర అంశాలపై మాట్లాడారు. ఓటర్ల నమోదుకు 1, జనవరి 2024 ప్రామాణికంగా తీసుకు ని 18 ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరిని ఓటరు జాబితాలో చోటు కల్పించేలా కార్యాచరణ రూపొందించాలన్నారు. పోలింగ్ కేంద్రాల పునర్ వ్యవస్థీకరణ, చేయాలని, ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ, ఓటర్ల తొలగింపు, పొరపాట్లను పూర్తిస్థాయిలో సవరించాలని అధికారులను ఆదేశించారు. జనవరి 6న ముసాయిదా ఓటరు జాబితా విడుదల చేసి, 22న జాబితాపై అభ్యంతరాలను స్వీకరించి, ఫిబ్రవరి 2లోగా వాటిని పరిష్కరించాలన్నారు. ఫిబ్రవరి 8న తుది ఓటరు జాబితా రూపొందించాలన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు ఈ ఓటరు జాబితా కీలకమన్నారు. అందుకు జాబితాను పకడ్బందీగా రూపొందించాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ హనుమంత్ కె.జండగే, భువనగిరి రెవెన్యూ డివిజన్ అధికారి అమరేందర్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ నాగేశ్వరాచారి, తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

### 'ప్రజావాణి'లో 12 ఫిర్యాదులు

రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లాకు చెందిన ప్రజలు సద్వినియోగం పర్చుకోవాలని డీఆర్వో పద్మజారాణి, కోరారు. కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన ప్రజల నుంచి సోమవారం డీఆర్వో పద్మజారాణి 12 ఫిర్యాదులను స్వీకరించారు. అందులో రెవెన్యూకు చెందినవి 9 కాగా, పోలీసుశాఖ, ఉపాధి కల్పన శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ పరిధిలో ఒక్కో ఫిర్యాదు అందింది. కాగా, ఎన్నికల కోడ్ కారణంగా ఈ నెల 5నుంచి మొత్తం తొమ్మిది వారాల పాటు ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేశారు. కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శేఖర్‌రెడ్డి, పాల్గొన్నారు.

# ఇబాదత్ ఖానాలోకి.. మహిళలను అనుమతించాల్సిందే

### వారు ఏవిధంగానూ తక్కువ కాదు: హైకోర్టు

**యదార్థవాది, హైదరాబాద్, 11 డిసెంబర్:** రాజధాని హైదరాబాద్‌లోని దారుల్‌షిఫాలో ఉన్న ఇబాదత్‌ఖానాలోకి అక్బరీశాఖ సహా షియా ముస్లిం మహిళలందరినీ అనుమతిం చాల్సిందేనని హైకోర్టు స్పష్టం చేసింది. ఇబాదత్‌ఖానా అంటే.. ప్రార్థనలు, కూటములు, వేడుకలు, ఇతర ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరుపుకొనే ప్రదేశం. షియావర్గానికి చెందిన మహిళలను ఇబాదత్‌ఖానాలోకి అనుమతించకపోవడాన్ని సవాల్ చేస్తూ అంజుమన్-ఏ-అలవి, షియా ఇమామియా ఇత్నాసారి అక్బరీ సొసైటీ నాయకురాలు అస్మా ఫాతిమా హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ భీమపాక నగేశ్ ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. ముతవలీల కమిటీ షియావర్గం మహిళలను అనుమతించడం లేదని.. దీనిపై వక్ఫ్‌బోర్డుకు ఎన్నిసార్లు వినతులు సమర్పించినా లాభం లేకపోయిందని తెలిపారు. ఇరువర్గాల వాదనలూ నమోదు చేసుకున్న ధర్మాసనం.. ప్రతి వర్గం, మతం నిత్యమైన, సత్యమైన మూలమతంలోని అంతర్భాగం అని తెలుసుకోగలిగితే ఈ సంఘర్షణే ఉండదని..

కొంతమంది అసమానతలంటూ తప్పుదోవపట్టిస్తున్నందుకే సంఘంలో సంఘర్షణలు ఏర్పడుతున్నాయని వ్యాఖ్యానించింది. "పురుషుడి కంటే స్త్రీ ఏ విధంగానూ తక్కువ కాదు. ఒకవేళ తక్కువ అనుకుంటే.. మనకు జన్మనిచ్చిన తల్లి కూడా స్త్రీయే. తల్లి కంటే



మనం ఎక్కువ అవుతామా?" అని ధర్మాసనం ప్రశ్నించింది. మహిళలు నిరభ్యంతరంగా ప్రార్థనలు చేసుకోవచ్చని.. తనకు ఎలాంటి భేదాలులేవని భగవంతుడే పవిత్ర గ్రంథాల ద్వారా చెప్తున్నప్పుడు.. మహిళల పట్ల వివక్ష తగదని వ్యాఖ్యానించింది. మహిళలకు రాజ్యాంగం సమానత్వ హక్కు కల్పించిందని.. వారి హక్కులను కాలరాయడానికి వీల్లేదని స్పష్టం చేసింది. ఈమేరకు ఇబాదత్‌ఖానాలోకి షియావర్గానికి చెందిన మహిళలను అనుమతించాల్సిందేనని ముతవలీల కమిటీకి ఆదేశాలు జారీచేసింది. మహిళలను రానివ్వకపోవడానికి కారణాలు వివరిస్తూ కౌంటర్ దాఖలు చేయాలని వక్ఫ్‌బోర్డు సహా ఇతర ప్రతివాదులకు ఆదేశాలు జారీచేస్తూ విచారణను నాలుగువారాలకు వాయిదా వేసింది.

# డ్రగ్స్ కేసుల్లో ఎంతటి వారైనా వదలొద్దు

- గ్రేహౌండ్స్, ఆక్టోపస్ తరహాలో టీఎస్ నాబ్..
- త్వరలో పూర్తిస్థాయి డైరెక్టర్ నియామకం
- మౌలిక సదుపాయాలకు రూ.50 కోట్లు
- అధికారులతో సమీక్షలో సీఎం రేవంత్
- సీఎం ప్రశ్నలకు అధికారుల అవాక్కు
- జవాబు లేక కనుక్కుంటామన్న వైనం
- 8 పూర్తి చర్చ, స్వేచ్ఛతో అధికారుల్లో జోష్

**యదార్థవాది, హైదరాబాద్, 11 డిసెంబర్ :** డ్రగ్స్ కేసుల్లో ఎంతటి వారున్నా వదలొద్దని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పోలీసు, ఎక్సైజ్ శాఖ అధికారులను ఆదేశించారు. డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపాలని, రాష్ట్రంలోకి డ్రగ్స్ తేవాలంటేనే భయపడే పరిస్థితి తీసుకురావాలన్నారు. గ్రేహౌండ్స్, ఆక్టోపస్ తరహాలో రాష్ట్ర యాంటీ నార్కొటిక్ బ్యూరో (టీఎస్ నాబ్)కు దేశంలోనే ప్రత్యేక గుర్తింపు తేవాలని సూచించారు. మాదకద్రవ్యాల నిరోధం, నిందితులపై చర్యలకు సంబంధించి సీఎం రేవంత్ పోలీసు, టీఎస్ నాబ్, ఎక్సైజ్ అధికారులతో సచివాలయంలో సోమవారం సుమారు నాలుగు గంటల పాటు సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. సునిశితంగా చర్చించిన సీఎం అధికారులకు పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చాలన్నారు.



రాష్ట్రంలో డ్రగ్స్ వినియోగించినా, విక్రయించినా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. డ్రగ్స్ కేసుల్లో పట్టుబడేవారు ఎంత టివారైనా ఉపేక్షించవద్దని స్పష్టం చేశారు. కేసుల నమోదు, దర్యాప్తు లో పూర్తి స్వేచ్ఛ ఉంటుందని అధికారులకు భరోసా ఇచ్చారు. టీఎస్ నాబ్‌ను దేశంలోనే నంబర్ వన్‌గా చేయాలని, త్వరలో పూర్తిస్థాయి డైరెక్టర్ నియమిస్తామన్నారు. టీఎస్ నాబ్‌లో పనిచేసేందుకు ఆయా విభాగాల్లో పూర్తిస్థాయిలో నిష్ఠాతులైన, అంకితభావంతో పనిచేసే అధికారులు, సిబ్బందిని ఎంచుకుని నియమించాలన్నారు. డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలు, చట్టపరంగా ఎదురయ్యే ఇబ్బందులను యువతకు వివరించేందుకు విద్యా సంస్థల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. గత ఏడాది నవంబరులో టీఎస్ నాబ్ కమిటీ గడువు ముగిసిన విషయం అధికారుల ద్వారా తెలుసుకున్న సీఎం రేవంత్ రెడ్డి.. త్వరలో కొత్త కమిటీ ఏర్పాటు చేస్తామని చెప్పారు.

### 24 గంటల్లో రూ.50 కోట్లిస్తా

టీఎస్ నాబ్‌కు అవసరమైన వాహనాలు, ఇతర మౌలిక సదుపాయాల కోసం గత ప్రభుత్వం రూ.29 కోట్లు కేటాయించినా నిధులు విడుదల చేయలేదని అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లా రు. రూ.29 కోట్లు కాదు... 24 గంటల్లో రూ.50 కోట్లు మంజూరు చేస్తామని సీఎం స్పష్టం చేశారు. డ్రగ్స్ కేసుల్లో పట్టుబడే విదేశీయు లు కేసు వీగిపోయిన తర్వాత వారి సొంత దేశానికి డిపోర్ట్ చేసేంత వరకు డీ అడిక్షన్ సెంటర్‌లో ఉండేలా ఏర్పాటు చేయాలన్నారు.

స్థానంలో 15.5 డిగ్రీలు నమోదు కాగా ఆదివారం 4.5 డిగ్రీలు తగ్గి 11 డిగ్రీలు నమోదైంది. అరకులోయ కేంద్ర కాఫీ బోర్డులో 12.3 డిగ్రీలు, పాడేరు మండలంలోని మినుములూరు కేంద్ర కాఫీ బోర్డు వద్ద 13 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదైనట్లు కాఫీబోర్డు వర్గాలు తెలిపాయి. ఆయా ప్రాంతాల్లో సాయంత్రం నుంచి చలిగాలులు విజృంభిస్తున్నాయి. జిల్లా వ్యాప్తంగా చలిగాలుల తీవ్రత ఉన్నప్పటికీ మంచు అందాలను తిలకించేందుకు పర్యాటకులు ఎక్కువగా ఆసక్తి చూపుతున్నారు. తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర ప్రాంతాల నుంచి పర్యాటకులు భారీగా తరలివచ్చి అందాలను వీక్షిస్తూ పరవశిస్తున్నారు.

చింతపల్లి మండలంలోని లంబసింగిలోని చెరువులవెనం, పాడేరు మండలంలోని వంజంగి హిల్స్, హుకుంపేట మండలంలోని సీతమ్మకొండ, అరకులోయ మండలంలోని మాడగడ హిల్స్ ప్రాంతాలకు వేకువజామునే చేరుకుని పొగమంచు, సూర్యోదయం, మేఘాల అందాలను వీక్షిస్తున్నారు.

## ద్రాక్షారామ శ్రీ భీమేశ్వర స్వామి ఆలయానికి పోటెత్తిన భక్తులు

**యదార్థవాది, రామచంద్రపురం, 11 డిసెంబర్:** కార్తీక మాసం ఆఖరి సోమవారం పురస్కరించుకొని దక్షిణ కాశీగా పిలవబడే ద్రాక్షారామం శ్రీ మణిక్యంబ సమేత శ్రీ భీమేశ్వర స్వామి ఆలయానికి పోటెత్తిన భక్తులు. వేకువ జాము నుంచే భక్తులు వచ్చి స్వామివారిని అమ్మవారిని దర్శించుకుంటు ధిపారద చేసుకుంటున్నారు పంచరామ క్షేత్రమైన ద్రాక్షారామానికి కార్తీక మాసంలో వేలాదిగా భక్తులు తరలివస్తుంటారు. సోమవారం రోజు అధిక సంఖ్యలో భక్తులు వస్తుంటారు. ఇక్కడకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా క్యూ లైన్స్ ఏర్పాటు చేసి ఉచిత దర్శనాలు కల్పస్తున్నారు అదేవిధంగా 50 రూపాయలు వంద రూపాయలు దర్శనాలను కూడా ఆలయ అధికారులు భక్తులకు కలగజేశారు. పిల్లలకు ఉచితంగా పాలు పెద్దలకు తాగునీరు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. భక్తులకు ఏటువంటి అసౌకర్యం కలగుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి టీ తార్కేశ్వరావు వెల్లడిస్తున్నారు.

## అయ్యప్ప మాలతో వచ్చిన బాలికను అడ్డుకున్న స్కూలు యాజమాన్యం

**యదార్థవాది, రంగారెడ్డి, 11 డిసెంబర్:** రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ బండ్లగూడ లో ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం అతి ఉత్సాహం చూపించింది. అయ్యప్ప మాల వేసుకుంటే స్కూల్ లోకి నో ఎంట్రీ.. స్కూల్ డ్రెస్ ఉంటేనే స్కూల్ లోకి అనుమతి అంటూ యాజమాన్యం చిన్నారిని తోసేసింది. చిన్నారి గంట పాటు ఎండ లోనే నిలబడింది. తరువాత స్కూలు వాళ్లు చిన్నారి న తండ్రి సమాచారం ఇచ్చారు. దాంతో తండ్రి వచ్చి స్కూల్ యాజమాన్యాన్ని నిలదీసాడు. ఎందుకు రానివ్వరో చెప్పండి అంటూ ప్రశ్నించాడు. మొబైల్ ఫోన్ లో రికార్డ్ చేయడానికి ప్రయత్నిస్తే, అడ్డుకున్నారు.

## సింగరేణి ఎన్నికలకు అంతా సిద్ధం

(మొదటి పేజీ తరువాయి భాగం)

సింగరేణిలో సూమారు 68వేల 712 మంది కార్మికుల తగ్గి పోయారు.సింగరేణిలో మొట్ట మొదటి సారిగా 1998 సెప్టెంబర్‌లో గుర్తింపు సంఘం ఎన్నికలు జరుగగా 1లక్ష 8వేల 212 మంది కార్మిక ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోగా నాడు మొదటి సారిగా కార్మికులు ఎఐటియుసి సంఘాన్ని గుర్తింపు సంఘంగా గెలిపించారు. రెండవ సారి 2001 ఫిబ్రవరిలో సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలు జరుగగా నాడు 1లక్ష 3వేల 904 మంది కార్మిక ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. రెండవ సారీ కూడా గుర్తింపు సంఘంగా ఎఐటియుసి గెలుపొందింది. మూడవ సారి 2003 మే నెలలో జరిగిన ఎన్నికల్లో 93 వేల 470 మంది కార్మిక ఓటర్లు ఉన్నారు. మూడవ సారి గుర్తింపు సంఘంగా ఐఎన్‌టియుసి సంఘంను కార్మికులు గెలిపంచారు. నాలుగవ సారి 2007 సంవత్సరం మే నెలలో సింగరేణి ఎన్నికలు జరుగగా సింగరేణిలో 75వేల 376 మంది కార్మికులు ఉన్నారు. నాలుగవ సారి మళ్లీ ఎఐటియుసి సంఘాన్ని కార్మికులు గెలిపించారు.ఐదవ సారి 2012 జూన్‌లో సింగరేణి ఎన్నికలు నిర్వహించగా నాడు 63వేల 827 మంది కార్మికులు ఉన్నారు. ఐదవసారి సింగరేణిలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం(టిబిజికెఎస్) ను కార్మికులు గెలిపించారు. ఆరవ సారి 2017 అక్టోబర్ నెలలో గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించగా నాడు సింగరేణిలో 52వేల 217 మంది కార్మికులు ఉన్నారు. ఆరవ సారి కూడా కార్మికులు టిబిజికెఎస్ సంఘాన్ని గుర్తింపు సంఘంగా గెలిపించారు. 2021లో సింగరేణి ఎన్నికలు జరుగాల్సి ఉన్నప్పటికి 2023 వరకు వాయిదా వేస్తు వచ్చారు. సింగరేణిలో 7వ సారి జరిగే గుర్తుంపు సంఘం ఎన్నికల్లో 39వేల 500 మంది కార్మిక ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.ఈనెల 27న జరుగనున్న సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో 13 సంఘాలు పోటీలో నిలిచే అవకాశాలు ఉన్నాయి. ఈనెల 10 తేదిన సింగరేణిలో ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ఉంది. సింగరేణిలో ప్రస్తుతం ఎఐటియుసి, ఐఎన్‌టియుసి, హెచ్‌ఎంఎస్, బిఎంఎస్, సిఐటియు, టిబిజికెఎస్, టిఎన్‌టియుసి, ఐఎఫ్‌టియు, ఎఐఎఫ్‌టియు, సింగరేణి ఐక్య కార్మిక సంఘం, సింగరేణి ఉద్యోగుల సంఘం, ఎస్‌సి,ఎస్‌టి ఎంప్లాయిస్ సంఘం, ఎలక్ట్రిషన్ హెల్పర్ అసోసియేషన్ సంఘంలు సింగరేణి ఎన్నికల్లో పోటీలో ఉండనున్నట్లు తెలుస్తోంది.సింగరేణిలో ఈనెల 27న సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలు జరుగనున్న నేపద్యంలో 13 సంఘాలు పోటీలో ఉండబోతున్న నేపద్యంలో అన్ని సంఘాలు ఒంటరి పోరుకు సిద్దం అవుతున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా ఎఐటియుసి, ఐఎన్‌టియుసి సంఘాలు కలసి సింగరేణిలో పోటీ చేస్తాయా అనే ఊహాగానాలు వెలువడుతున్న నేపద్యంలో పట్టు విడుపు ఎవరు వీడడం లేదనే వాదనలు వినవస్తున్నాయి, నవంబర్ 30న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్, సిపిఐ పొత్తుల కలయిలో పోటీ చేయగా, సింగరేణిలో కూడా కలుస్తారా అనే సందేహాలు వ్యక్తం అవు చున్నాయి. కాగా ఎఐటియుసి నాయకులు మాత్రం పొత్తు ఉండక పోవచ్చునే సంకేతాలు తెలియ జేస్తున్నారు. ఐఎన్‌టియుసి పొత్తులో సగం అడుగుతుందనే విషయం సమచార వర్గాల ద్వారా తెలుస్తోంది. కాని ఎఐటియుసి మాత్రం సుముఖంగా లేనట్లు తెలుస్తోంది. ఏది ఏమైన ఈనె 27 ఉదయం నుండి సాయంత్రం వరకు ఎన్నికలు, అనంతరం ఫలితాలు ఉండడంతో కార్మిక వర్గాల్లో కాస్తా ఉత్కంఠ నెలకొంది.

హైదరాబాద్ కార్యాలయంలో చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ కార్యాలయంలో, డైరెక్టర్ ఫా, ఫైనాన్స్ మరియు కార్పొరేట్ పర్సనల్ జనరల్ మేనేజర్లు బసవయ్య హనుమంతరావు లకు వ్యక్తిగతంగా కూడా ఇవ్వడం జరిగినది వారు సానుభూతితో పరిష్కరిస్తామని హామీ ఇచ్చినారు.

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో సింగరేణి సంస్థ ఉద్యోగులు కీలక పాత్ర పోషిస్తున్నారు కానీ రిటైర్డ్ ఉద్యోగులు ప్రస్తుతం అరకొర పెన్షన్‌తో ఆర్థిక ఇబ్బందులతో పాటు ఆరోగ్య, వైద్య సదుపాయాలకు సంబంధించిన తీవ్రమైన సమస్యలను ఎదుర్కొంటున్నాము. ఎంపానెల్డ్ దవాఖానాల ద్వారా పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు ఉచిత, అపరిమిత మరియు అవాంతరాలు లేని వైద్య సదుపాయాలను అందించాలి. తెలంగాణ అంతటా జిల్లా ప్రధాన కేంద్రాలలో అన్ని రకాల ఉచిత అపరిమిత వైద్య సౌకర్యాలు కల్పించాలి. ప్రస్తుతం కొత్తగూడెం, గోదావరిఖని, భూపాలపల్లి, మందమర్రిలో తదితర ప్రాంతాలలో ఉన్న సింగరేణి డిస్పెన్సరీల నుంచి మందులు తీసుకోవాల్సి వస్తుంది. రిటైర్డ్ అయిన తర్వాత చాలామంది ఉద్యోగులు హైదరాబాద్ కరీంనగర్ వరంగల్ ఖమ్మం మంచిర్యాల తదితర ప్రాంతాలలో స్థిర నివాసం ఏర్పరచుకొని శేష జీవితం గడుపుతున్నారు. రిటైర్డ్ ఉద్యోగులు సింగరేణి ప్రాంతాలకు రాకపోకలు సాగించుటకు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నా ము. రిటైర్డ్ బొగ్గు ఉద్యోగులకు మరియు కుటుంబ సభ్యులకు ప్రస్తుత వైద్య బీమాను సమీక్షించి మరియు సవరించి సమగ్ర మరియు వైద్య విధానాన్ని రూపొందించాలి. రిటైర్డ్ బొగ్గు ఉద్యోగులు ప్రభుత్వ పథకాల కంటే



చాలా అతి తక్కువ పెన్షన్‌ను పొందుతున్నారు. సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులు దాదాపు రెండువేల మంది వెయ్యిలోపు పెన్షన్ పొందుతున్నారు. కాబట్టి సౌకర్యవంతమైన జీవితాన్ని గడపడానికి పెన్షన్‌ను పెంచాలి. సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా పెన్షన్ కూడా అమలు చేయాలని కోరుతున్నాం ఈ సమస్యలను సానుభూతితో పరిశీలించి మా జీవితాలలో వెలుగు నింపుతారని మిమ్ములను మనస్ఫూర్తిగా వేడుకుంటున్నాము.

ఈ కార్యక్రమంలో సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు దండంరాజు రాంచందర్ రావు, కార్యదర్శి భూపల్లి బానయ్య, ఉపాధ్యక్షుడు ఆళవందార్ వేణుమాధవ్ తదితరులు పాల్గొన్నారు.

–దండంరాజు రాంచందర్ రావు
అధ్యక్షుడు

## వ్యవసాయం మార్పు దిశగా అడుగులు

**యదార్థవాది, హైదరబాద్, 11 డిసెంబర్:** వ్యవసాయ రంగంలో వినూత్న మార్పులకు బీజాలు పడుతున్నాయి. రైతులకు గట్టి మేలు తలపెట్టేలా పథకాలకు రూపకల్పన జరుగుతోంది. దశాబ్దకాలం తరువాత తెలంగాణ రాష్ట్రంలో తొలిసారి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. ఎన్నికల్లో రైతాంగానికి హామీలు ఇచ్చినటుగానే వాటిని అమలు చేసేందుకు అవసరమైన ప్రాథమిక ప్రణాళి కల రూపకల్పనపై అధికార యంత్రాగం దృష్టి సారించింది. ముఖ్యమంత్రిగా పదవీబాధ్యతలు చేపట్టిన రేవంత్‌రెడ్డి వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన వారే కావటంతో వ్యవసాయరంగం పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉన్నారు. అంతే కాకుండా కాంగ్రెస్‌పార్టీ పరంగా చేసిన వాగ్దానాలు కూడా అధికంగా వ్యవసాయరంగంతో ముడిపడినవే కావటంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యవసాయరంగంపై ప్రత్యేక దృష్టి సారించనున్నారు. ప్రతిపక్ష పార్టీలనుంచి, ప్రత్యేకించి ప్రధానప్రతిపక్ష పార్టీగాఉన్న బిఆర్ఎస్ పార్టీ నుంచి అపుడే డిమాండ్లు కూడా మొదలయ్యాయి. వ్యవసాయరంగానికి కాంగ్రెస్‌పార్టీ ఇచ్చిన వాగ్దానం మేరకు రైతుబంధు పథకం నిధులు పెంచి ఎప్పటి నుంచి నిధులు జమ చేస్తున్నారో స్పష్టంగా ప్రకటించాలని, క్వింటాలుకు రూ.500బోనస్ అమలు చేయాలని బిఆర్ఎస్‌పార్టీకి చెందిన మాజీ మంత్రి హరీష్ రావు శాసనసభ ఆవరణంలోనే కొత్త ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కొత్త ప్రభుత్వం కూడా ఎక్కువగా సమయం తీసుకోకుండా రైతుబంధు పథకం కింద నిధుల జమపై పూర్తి స్థాయిలో దృష్టిపెట్టింది. ఆర్థిక మల్లుభట్టి విక్రమార్క పదవీబాధ్యతలు చేపట్టిన వెంటనే క్షణం కూడా జాప్యం లేకుండా ఆర్థిక శాఖ ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించారు.ప్రభుత్వం విజయవంతంగా ముందుకు నడవాలంటే అర్థికశాఖ యంత్రాంగమే కీలకం అంటూ వ్యాఖ్యానించి రైతుబం ధు నిధుల జమకు సంబంధించి ఆర్థికశాఖపై ఉన్న తక్షణ కర్తవ్యాన్ని మంత్రి ఆ శాఖ ఉన్నతాధికారులకు గుర్తు చేశారు. తెలంగాణకు పొరుగునే ఉన్న కర్ణాటక రాష్ట్రంలో అక్కడి కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న వ్యవసాయ పథకాలు వాటి ఫలితాలపై రేవంత్ సర్కారు దృష్టి సారించింది.కర్ణాటకలో కృషి భాగ్య, కర్నాటక రైతు సురక్ష, ముఖ్యమంత్రి రైతు విద్యానిధి, సాగు, పంటల ప్రోత్సాహక పథకం, మైక్రో ఇరిగేషన్, అగ్రికల్చర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్,తదితర పథకాలు వాటి అమలు తీరును త్వరలోనే సమీక్షించే అవకాశాలు ఉన్నట్టు అధికారు వర్గాలు పేర్కొన్నా యి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర వ్యవసాయశాఖను నాగేశ్వరావుకు అప్పగించారు. తుమ్మల సీనియర్ నేత కావడం, గతంలో పలు శాఖలకు మంత్రిగా పని చేసిన అనుభవం ఉండటంతో ఎంతో కీలకమైన వ్యవసాయ శాఖను తుమ్మలచేతిలో పెట్టారు. మంత్రి తుమ్మల కూడా బాధ్యతలు చేపట్టిన వెంటనే శాఖపరమైన సమీక్షను వెంటనే ఏర్పాటు చేసేందుకు సిద్ధమవుతున్నారు. తనపై ఎంతో నమ్మకంతో కీల కమైన వ్యవసాయశాఖను అప్పగించినందున సిఎం నమ్మకాన్ని వమ్ము చేయకుండా తుమ్మల వ్యవసాయశాఖను ప్రగతి పథంలో నడిపించాలన్న పట్టుదలతో ఉన్నారు.గత ప్రభుత్వంలో పంటల బీమా పథకం అమలులో లేకపోవడంతో అతివృష్టి అనావృష్టి తదితర ప్రకృతి వైపరిత్యాల వల్ల పంటలు దెబ్బతిని రైతులు నష్టపో తూ వచ్చారు. రాష్ట్రస్థాయిలోనే పంటల బీమా పథకం రూపొం దిస్తున్న తరుణంలోనే ప్రభుత్వాలు మారిపోయాయి. కర్ణాటకలో ఇప్పటికే పిఎం ఫసల్ బీమా పథకం అమల్లో ఉంది. అదే పథకాన్ని తెలంగాణలో కూడా అమలు చేయాలా లేక కొత్త పథకాన్ని సిద్ధం చేయాలా అన్నది కూడా కొత్త ప్రభుత్వం త్వరలోనే స్పష్టత ఇవ్వనుంది.

## రెండు గ్యారంటీలు పూర్తి

**యదార్థవాది, హైదరబాద్, 11 డిసెంబర్:** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన రెండు రోజులకే రాష్ట్ర ప్రజలకు శుభవార్తలు వినిపించింది. ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో రెండు గ్యారెంటీలను.. ఈ రోజు నుంచి అమల్లోకి తీసుకొచ్చారు. సోనియాగాంధీ పుట్టిన రోజు సందర్భంగా.. మహాలక్ష్మి పథకంతో పాటు చేయూత పథకాన్ని అసెంబ్లీ ఆవరణలో సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అయితే.. మహాలక్ష్మి పథకం కింద రాష్ట్రంలోని మహిళలు వయసుతో సంబంధం లేకుండా కిలోమీటర్ల పరిమితేమి లేకుండా ప్రయా ణించే సౌకర్యాన్ని రేవంత్ సర్కార్ అమల్లోకి తీసుకొచ్చింది. ఇదే క్రమంలో.. చేయూత పథకంలో భాగంగా.. ఆరోగ్య శ్రీ కింద వైద్యం కోసం ఖర్చు పరిధిని రూ.10 లక్షలకు పెంచూతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ పథకం కూడా అమల్లోకి వస్తుందని ఉత్తర్వుల్లో అధికారులు పేర్కొన్నారు.

### ఆరోగ్య శ్రీ పథకం పూర్తి వివరాలివే..

చిన్నారులలో నమ్మకం మరియు భద్రతా భావం కలిగించడం ఎలా..! ఆరోగ్యశ్రీ క్రింద వైద్యం ఖర్చు పరిధి రూ.10 లక్షలకు పెంపు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో నేటి నుంచి అమలు. 2004లో ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రారంభించిన వైఎస్ రాజశేఖర్ రెడ్డి. గతంలో ఆరోగ్య శ్రీ పరిధి 5 లక్షలు మాత్రమే. నేటి నుంచి ఈ పథకం కింద రూ.10 లక్షల వరకు వైద్యం చేసుకునే అవకాశం. రాష్ట్రంలో 77 లక్షల 19 వేల మందికి ఆరోగ్యశ్రీ కార్డులు రాష్ట్రవ్యాప్తంగా 1,310 ఆసుపత్రిల్లో ఆరోగ్య శ్రీ సేవలు, 293 ప్రైవేట్ ఆస్పత్రులు, 198 ప్రభుత్వ ఆసుపత్రులు, 809 పీహెచ్‌సీలలో అందుబాటులో ఆరోగ్యశ్రీ సేవలు, ఆరోగ్య శ్రీ కింద అందుబాటులో ఉన్న 1,376 ఆపరేషన్లు, 289 వైద్య సేవలు.

## ఏపీలో బీఆర్ఎస్ ఫ్యూచర్ ఏంటీ

**యదార్థవాది, విజయవాడ, 11 డిసెంబర్:** ఏపీ బీఆర్ఎస్ నేతల పరిస్థితి ఏంటి? కొద్ది నెలల కిందట పార్టీ అంటూ హడావిడి చేశారు. ఇప్పుడు తెలంగాణ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమితో ఏపీలో పరిస్థితి ఏమిటన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది. ఏపీలో ప్రధాన సామాజిక వర్గాలను టార్గెట్ చేసుకుంటూ.. పార్టీని విస్తరించాలని కేసీఆర్ భావించారు. అందుకు తగ్గట్టుగానే కొందరు మాజీ ఐఏఎస్అధికారులు పార్టీలో చేరారు. హైదరాబాద్ వేదికగా కీలక సమావేశాలు నిర్వహించారు. అయితే తాజాగా బీఆర్ఎస్ ఓటమితో ఆ నేతలంతా నైరాశ్యంలో మునిగిపోయారు.తెలంగాణ రాష్ట్ర సమితిగా ఉన్న తన పార్టీని భారత రాష్ట్ర సమితిగా కేసీఆర్ మార్చారు. ఏపీ తో పాటు ఒడిశా, మహారాష్ట్రలో పార్టీని విస్తరించాలని చూశారు. కొంతమంది నేతలను సైతం పార్టీలో చేర్చుకున్నారు. ఒడిశాలో అయితే మాజీ సీఎం గిరిధర్ గోమాంగో లాంటి నేతలను చేర్చుకొని పార్టీని విస్తరించాలని భావించారు. అయితే ఎందుకో అనుకున్నంత స్థాయిలో విస్తరించలేకపోయారు. ఇప్పుడు తెలంగాణలో ఓటమితో జాతీయ పార్టీగా విస్తరణ సాధ్యమేనా? అన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది.ఏపీలో జగన్ మిత్రుడు గా ఉన్నారు. చంద్రబాబుతో ఒక రకమైన సంవాదాన్ని పెంచుకున్నారు. ఇటువంటి తరుణంలో జగన్ కు మేలు చేయడం, జాతీయ పార్టీగా విస్తరించాలన్న ధ్యేయంతో ఏపీలో బీఆర్ఎస్ కార్యవర్గంతో పాటు కార్యాలయాన్ని సైతం ప్రారంభించారు. ఏపీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడిగా తోట చంద్రశేఖర్ ను నియమించారు. మాజీ మంత్రి రావెల కిషోర్ బాబు, పార్థసారథి వంటి నేతలు సైతం బీఆర్ఎస్ లో చేరారు. కాపు సామాజిక వర్గంతో పాటు వెలమ సామాజిక వర్గాన్ని టార్గెట్ చేసిబలం పెంచుకోవాలని ఆలోచన చేశారు. అది అంతిమంగా జగన్ కు ప్రయోజనం చేకూర్చుతుందని.. టిడిపి, జనసేన లకు నష్టం చేకూర్చుతుందని భావించి.. చాలా రకాల ప్రయత్నాలు చేశారు.

ముఖ్యంగా జనసేన నేతలను టార్గెట్ చేసుకొని పార్టీలో చేర్చుకున్నారు. ఇప్పుడు తెలంగాణ ఓటమితో సీన్ మారింది.ఏపీలో దూకుడుగా పార్టీని ముందుకు తీసుకెళ్తారని భావించినా.. క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితి సానుకూలంగా లేదు. బీఆర్ఎస్ ఏర్పాటు సందర్భంగా విశాఖలో కానీ.. విజయవాడలో కానీ భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. అటు మహారాష్ట్రలో సైతం కెసిఆర్ సభలు నిర్వహించారు. ఇంతలో తెలంగాణ ఎన్నికలు వచ్చాయి. బీఆర్ఎస్ కు ఓటమి తప్పలేదు. దీంతో తెలంగాణ రాజకీయాలపైనే కెసిఆర్ దృష్టి సారించాల్సిన అవసరం వచ్చింది. జాతీయ పార్టీ విస్తరణ అనేది అంత సాధ్యమయ్యే పని కాదని? ఆ భావజాలం నుంచి తప్పుకుంటేనే కెసిఆర్ తెలంగాణలో పార్టీని నిలబెట్టగలరన్న విశ్లేషణలు ప్రారంభమయ్యాయి. అలా చేస్తేనే జాతీయ పార్టీలు సైతం మద్దతు తెలిపే అవకాశం ఉంది. మరి ఏం జరుగుతుందో చూడాలి.



**యదార్థవాది, హైదరాబాద్, 11 డిసెంబర్:** మాజీ సీఎల్పీ నేత జానారెడ్డి ని ఆయన నివాసంలో సీఎం రేవంత్ రెడ్డి సోమవారం ఉదయం మార్యాదపూర్వకంగా కలిసారు. సీఎం రేవంత్ రెడ్డిని జానారెడ్డి దంపతులు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## కౌన్సిల్‌లో కాంగ్రెస్ బలహీనం

**యదార్థవాది, హైదరబాద్, 11 డిసెంబర్:** సంపూర్ణ మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ గెలిచి తెలంగాణలో అధికారంలోకి వచ్చింది. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం కూడా చేశారు. క్యాబినెట్ ఏర్పడింది పరిపాలన మొదలైంది. అయితే శాసన మండలిలో మాత్రం ఇంకా భారత రాష్ట్ర సమితి మెజారిటీ సభ్యులతో హవా కొనసాగించనుంది. మొత్తం తెలంగాణ కౌన్సిల్ లో 40 సీట్లు ఉన్నాయి. అందులో కాంగ్రెస్ ఉన్నది ఒకే ఒక్క సీటు.. గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో గెలిచిన జీవన్ రెడ్డి మాత్రమే ఇప్పుడున్న కాంగ్రెస్ ఎమ్మెల్సీ. ఎంఐఎం కు రెండు సీట్లు, బీజేపీకి ఒక ఎమ్మెల్సీ, ఇండిపెండెంట్ గా మరో ఎమ్మెల్సీ ఉన్నారు. తాజాగా అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొందింది నలుగురు ఎమ్మెల్సీలు. పల్లా రాజేశ్వర్ రెడ్డి, కౌశిక్ రెడ్డి, కడియం శ్రీహరి, కసిరెడ్డి నారాయణరెడ్డి లు ఎమ్మెల్యేలుగా గెలిచి తాజాగా ఎమ్మెల్సీలుగా రాజీనామా చేశారు. ఈ నాలుగు స్థానాలకు ఎన్నికలు రావాల్సి ఉంది. ఇందులో కూడా కడియం శ్రీహరి కౌశిక్ రెడ్డి ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. తాజాగా అసెంబ్లీలో ఉన్న ఎమ్మెల్యేల సంఖ్య ప్రకారం ఇందులో ఒకటి మాత్రమే కాంగ్రెస్ కు వస్తుంది మరోకటి బీఆర్ఎస్ కు వెళ్లే అవకాశం ఉంది. ఇక రెండు ఎమ్మెల్సీలు గవర్నర్ వద్ద ఖాళీగా ఉన్నాయి. అవి కూడా తాజాగా ఏర్పడిన ప్రభుత్వం సిఫారసుతో రెండు కాంగ్రెస్ కు వచ్చే అవకాశం ఉంది.ఇక గ్రేటర్ ఎన్నికల్లో ఒకటి లోకల్ బాడీ ఎన్నికల్లో మరోకటి ఖాళీ అయింది. ఇవన్నీ పోను ఇప్పటికీ భారత రాష్ట్ర సమితికి 28 మంది ఎమ్మెల్సీలు కౌన్సిల్లో ఉన్నారు. 2025 వరకు కొత్తగా ఎమ్మెల్సీ సీట్లు ఖాళీ అయ్యే అవకాశం లేదు. గతంలో తెలంగాణ ఏర్పడిన కొత్తలో బీఆర్ఎస్‌కు ఇదే పరిస్థితి. అప్పటికే ఉన్న కాంగ్రెస్ టిడిపి ఎమ్మెల్సీలను పార్టీలో చేర్చుకొని లెజిస్లేటివ్ పార్టీలను విలీనం చేసుకుంది బీఆర్ఎస్. ఇప్పుడు కాంగ్రెస్ కూడా ఇతర పార్టీల నుంచి ఎమ్మెల్సీలను చేర్చుకుంటుందా లేక ఇంకేదైనా వ్యూహంతో ముందుకు వెళుతుంది అనేది ఆసక్తిగా కనిపిస్తుంది.

## ప్రజలకు రుణపడి ఉంటా

### ఇచ్చిన గ్యారంటీలను అమలు చేస్తాము
### ఎమ్మెల్యే విజయరమణారావు

**యదార్థవాది, పెద్దపల్లి, 11 డిసెంబర్:** నియోజకవర్గ ప్రజలకు తాను రుణపడి ఉంటానని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు. నూతనంగా ఎన్నికైన ఆయన అసెంబ్లీలో ప్రమాణస్వీకార అనంతరం తొలిసారిగా పెద్దపల్లికి వస్తున్న సందర్భంగా ఆయనను కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. జిల్లా సరిహద్దు గర్రెపల్లి గ్రామం నుండి బైక్ ర్యాలీతో స్వాగతం పలికారు. భారీ గజమాలతో సత్కరించి సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజక వర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసి చూపెడతానని పేర్కొన్నారు. సోనియా గాంధీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలను నియోజకవర్గంలోని ప్రజలకు అందే విదంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ముఖ్య మంత్రి ఎన్నికల్లో హామీ ఇచ్చినట్టుగా ప్రభుత్వం ఏర్పడ్డ వెంటనే 2 గ్యారంటీలను అమలు చేశారన్నారు. 100 రోజుల్లో మిగతా 4 గ్యారెంటీలు అమలు చేసి చూపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు, మాజీ చైర్మన్ ఎలువాక రాజయ్య, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 370 ఆర్టికల్ రద్దు ప్రకటనలో జోక్యం చేసుకోలేం

### సుప్రీంకోర్టు కీలక తీర్పు

**యదార్థవాది, న్యూఢిల్లీ, 11 డిసెంబర్:** జమ్మూకశ్మీర్కు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించే రాజ్యాంగంలోని ఆర్టికల్ 370 రద్దు అంశంపై సుప్రీంకోర్టు సోమవారం కీలక వ్యాఖ్యాలు చేసింది. జమ్మూ కాశ్మీర్ అంశంపై రాష్ట్రపతి ప్రకటనలో జోక్యం చేసుకోలేమని చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం స్పష్టం చేసింది.

## దేశ అత్యున్నత న్యాయ స్థానం చారిత్రాత్మక తీర్పు ఇచ్చింది

(మొదటి పేజీ తరువాయి భాగం)

తెలుసు. జమ్మూ కాశ్మీర్ దేశం లో అంతర్భాగం కాదని భావించిన తరుణంలో 370 అధికరణ రద్దు చేయడం ద్వారా కాశ్మీర్ దేశ అంతర్భాగం అనే నమ్మకం కలిగింది. 370 అధికరణకు అభ్యంతరం తెలుపుతూ బిజెపి వ్యవస్థాపనకు మూల కారకులు శ్యామా ప్రసాద్ ముఖర్జీ జమ్మూ కాశ్మీర్ వెళ్లినప్పుడు ఆయనను అరెస్టు ఆయన ఆనుమానస్పద రీతిలో మృతి చెందడం వంటి సంఘటనలు దేశ ప్రజలు మరువలేదు. నేడు సుప్రీం తీర్పు దేశ ప్రజలు పూర్తిగా స్వాగతిస్తున్నారు. ఈ మేరకు బిజెపి రాష్ట్ర కార్యాలయం నుండి ప్రకటన విడుదల చేశారు.

# ఆ స్లాంగ్ కోసం సాయి పల్లవి కష్టాలు !



గీతా ఆర్ట్స్ బ్యానర్ లో నాగ చైతన్య హీరోగా చందూ మొండేటి దర్శకత్వంలో తెరకెక్కబోతున్న మూవీ తండేల్. తాజాగా ఈ సినిమా ఓపెనింగ్ జరిగింది. గీతా ఆర్ట్స్ బ్యానర్ లో నాగ చైతన్య హీరోగా చందూ మొండేటి దర్శకత్వంలో తెరకెక్కబోతున్న మూవీ తండేల్. తాజాగా ఈ సినిమా ఓపెనింగ్ జరిగింది. సాయి పల్లవి ఈ చిత్రంలో నాగ చైతన్యకి జోడీగా కనిపించబోతోంది. పాన్ ఇండియా లెవల్ లో భారీ బడ్జెట్ తో ఈ మూవీని గీతా ఆర్ట్స్ లో అల్లు అరవింద్ నిర్మిస్తున్నారు. జనవరి నుంచి రెగ్యులర్ షూటింగ్ స్టార్ట్ కానుంది. ప్రస్తుతం ఈ మూవీ ప్రీప్రొడక్షన్ వర్క్ స్టార్ట్ అవుతోంది. ఇదిలా ఉంటే సినిమాలో సాయి పల్లవి పాత్ర గురించి దర్శకుడు చందూ మొండేటి క్లారిటీ ఇచ్చారు. ఆమె శ్రీకాకుళంకి చెందిన ఒక పల్లెటూరి అమ్మాయి పాత్రలో సినిమాలో కనిపించబోతోంది. ఆమె పాత్రలో చాలా షేడ్స్ ఉంటాయి. అలాగే పక్కా శ్రీకాకుళం స్లాంగ్ లోనే ఆమె పాత్ర సంభాషణలు కూడా ఉంటాయని క్లారిటీ ఇచ్చాడు.

ఇక పాత్ర పెర్ఫెక్షన్ కోసం సాయి పల్లవి ప్రత్యేకంగా శ్రీకాకుళం స్లాంగ్ నేర్చుకుంటుంది. దీనికోసం వర్క్ షాప్ కూడా కండెక్ట్ చేసినట్లు తెలిపారు. పూర్తిస్థాయిలో ఆమె పాత్ర మీద పట్టు సాధించడానికి ప్రయత్నం చేస్తుందని, కచ్చితంగా తండేల్ చిత్రంలో కొత్త సాయిపల్లవిని చూస్తారని చందూ చెప్పుకొచ్చారు. హీరో నాగ చైతన్యని ప్రేమించే అమ్మాయిగా సాయి పల్లవి కనిపిస్తుందని అన్నారు. అలాగే తన హక్కుల కోసం పోరాడే డేరింగ్ విమెన్ పాత్రలో పవర్ ఫుల్ పెర్ఫార్మెన్స్ ని కూడా ఇవ్వనుందని చందూ తెలిపారు. ఇక మూవీలో సాయి పల్లవి పాత్ర అందరిని ఆశ్చర్యపరుస్తుందని చెప్పారు. విరాటపర్వం, లవ్ స్టోరీ చిత్రాల తర్వాత సాయి పల్లవి చాలా గ్యాప్ తీసుకొని తండేల్ మూవీకి ఒకే చెప్పింది. ఈ మధ్యలో చాలా ఆఫర్స్ తిరస్కరించింది. దీనిని బట్టి ఈ చిత్రంలో ఆమె పాత్ర ఎంత గొప్పగా ఉండబోతోందో అర్థం చేసుకోవచ్చు. ఫిదా సినిమా కోసం తెలంగాణ స్లాంగ్ నేర్చుకొని పెర్ఫెక్ట్ గా భానుమతి క్యారెక్టర్ ని న్యాయం చేసిన సాయి పల్లవి తండేల్ లో సిక్కోలు యువతిగా జీవించేయడం ఖాయం అనే మాట వినిపిస్తోంది.

# ప్రొడ్యూసర్ అవతారం ఎత్తిన సమంత



సౌత్ ఇండియన్ స్టార్ హీరోయిన్ సమంత ఈ ఏడాది శాకుంతలం, ఖుషి సినిమాలతో ప్రేక్షకుల ముందుకి వచ్చింది. ఇందులో శాకుంతలం డిజాస్టర్ కాగా, ఖుషి ఎవరేజ్ టాక్ తో గట్టెక్కింది. సౌత్ ఇండియన్ స్టార్ హీరోయిన్ సమంత ఈ ఏడాది శాకుంతలం, ఖుషి సినిమాలతో ప్రేక్షకుల ముందుకి వచ్చింది. ఇందులో శాకుంతలం డిజాస్టర్ కాగా, ఖుషి ఎవరేజ్ టాక్ తో గట్టెక్కింది. ఈ రెండు చిత్రాల తర్వాత యాక్టింగ్ కి కొంతకాలం విరామం ఇచ్చింది. మయోసైటిస్ ట్రీట్మెంట్ కారణంగా వీక్ కావడం తిరిగి రికవరీ అయ్యే పనిలో ఉంది. తనని తాను స్ట్రాంగ్ గా మార్చుకోవడానికి, మెంటల్ గా రిలాక్సేషన్ తీసుకుంది వచ్చే ఏడాది మరల నటిగా ఆమె సినిమాలు స్టార్ట్ అయ్యే అవకాశం ఉంది. అయితే ఇప్పుడు ఎక్కువగా ఫిమేల్ సెంట్రిక్ కథలు చేయడంతో పాటు బాలీవుడ్ పైన సామ్ ఫోకస్ పెట్టింది. సిటాడెల్ ఇండియన్ వెర్షన్ వెబ్ సిరీస్ లో ఆమె నటిస్తోంది. ఇదిలా ఉంటే సినిమాలకి విరామం ఇచ్చిన ఫోటోషూట్ లతో మాత్రం సోషల్ మీడియాలో అమ్మడు యాక్టివ్ గానే ఉంటుంది. రెగ్యులర్ గా తనకి సంబందించిన అప్డేట్స్ ఇస్తూ న్యూస్ లో ఉంటోంది. హిందీలో ఒక సింగింగ్ రియాలిటీ షోకి జడ్జ్ గా తాజాగా సమంత వెళ్ళింది. ఇదిలా ఉంటే సామ్ నిర్మాతగా కొత్త జర్నీ స్టార్ట్ చేయబోతుంది. తాజాగా బ్యానర్ పేరు ప్రకటించి ఈ విషయాన్ని ధృవీకరించింది. ట్రలాల మూవింగ్ పిక్చర్స్ గా తన కొత్త ప్రొడక్షన్ హౌస్ పేరుని సమంత ప్రకటించింది. మండోవా మీడియా వర్క్స్ తో కలిసి ఈ సంస్థని ఏర్పాటు చేశారు. న్యూ జెనరేషన్ కంటెంట్ ని ఎంకరేజ్ చేసే ఉద్దేశ్యంతో ఈ ప్రొడక్షన్ హౌస్ స్టార్ట్ చేసినట్లు సమంత స్పష్టం చేసింది. లోబడ్జెట్ సినిమాలు, వెబ్ సిరీస్ లు ట్రలాల మూవీ పిక్చర్స్ బ్యానర్ పైన నిర్మించనున్నట్లు తెలియజేసింది. త్వరలో ఈ ప్రొడక్షన్ హౌస్ లో సినిమాని ఎనౌన్స్ చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. టాలీవుడ్ లో హీరోయిన్ గా సక్సెస్ అయ్యి ప్రొడక్షన్ హౌస్ పెట్టిన బ్యూటీస్ అతి తక్కువ మంది ఉన్నారు. వారిలో ఇప్పుడు సమంత కూడా చేరుతూ ఉండటం విశేషం. నయనతార తర్వాత సౌత్ నుంచి ప్రొడ్యూసర్ గా మారిన స్టార్ హీరోయిన్ గా సమంత నిలిచింది.

# 2023 శృతిహాసన్ కెరీర్ లో ఓ మ్యాజిక్!



అందుకు నేనేమి అతీతం కాదంటోంది శ్రుతి హాసన్. ఈ అమ్మడు కూడా 2023 జ్ఞాపకాల్ని స్మరించుకుంటు కొన్ని థింగ్స్ ని ఇన్ స్టా లో షేర్ చేసింది. 2023 అద్భుతంగా ఉంది. 2023 కి గుడ్ బై చెప్పి 2024 కి వెల్కమ్ చెప్పడానికి భామా మణులంతా రెడీ అయిపోతున్నారు. ఇప్పటికే డిసెంబర్ ద్వితియార్ధానికి వచ్చేసిం. మరో 20 రోజుల్లో కొత్త ఏడాదిలోకి అడుగు పెట్టబోతున్నాం. ఈ సందర్భం హీరోయిన్లు అంతా డిసెంబర్ నెల మొదలైన దగ్గర నుంచి కొత్త ఫోటోలతో ట్రీట్ ఇస్తోన్న సంగతి తెలిసిందే. ఈరేసులో టాలీవుడ్..కోలీవుడ్ భామలు తక్కువగా ఉన్నప్పటికీ బాలీవుడ్ భామల్లో ఈ కల్చర్ ఎప్పటి నుంచో ఉంది. యధావిధిగా ఈ ఏడాది కూడా దాన్ని కొనసాగిస్తున్నారు.

అందుకు నేనేమి అతీతం కాదంటోంది శ్రుతి హాసన్. ఈ అమ్మడు కూడా 2023 జ్ఞాపకాల్ని స్మరించుకుంటు కొన్ని థింగ్స్ ని ఇన్ స్టా లో షేర్ చేసింది. 2023 అద్భుతంగా ఉంది. చాలా కృతజ్ఞతలు.. ఇంకా నా జీవితంలో ఏమి రాబోతుందో" అని ఎదురు చూస్తున్నాను అని రాసుకొచ్చింది. నిజమే 2023 శ్రుతిహాసన్ కి ఎంతో కలిసొచ్చింది. 2022 లో ఎలాంటి సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాలేదు. కానీ 2023 లో మాత్రం వరుస విజయాలతో మంచి ఊపు మీదనే ఏడాదిని ముగించబోతుంది. 'వీరసింహా రెడ్డి'..'వాల్తేరు వీరయ్య'తో అమ్మడు వరుసగా విజయాలు దక్కించుకున్న సంగతి తెలిసిందే. ఇటీవలే రిలీజ్ అయిన 'హాయ్ నాన్న'లో స్పెషల్ అప్పిరియన్స్ తో ఆకట్టుకుంది. ఆ సినిమా కూడా మంచి విజయం సాధించింది. ఇలా అమ్మడికి 2023 లోమూడు విజయాలతో హ్యాట్రిక్ అందుకుందని చెప్పొచ్చు. ఇక 'సలార్' మొదటి భాగంతో పాన్ ఇండియాని షేక్ చేయడానికి రెడీ అవుతుంది. %రూశ్రీంశీ =ఘుంు% - సలార్ %ూూ%.. ఊచకోత ఏ రేంజ్ లో ఉంటుందో.. క్రిస్మస్ కానుకగా డిసెంబర్ లో ఆ సినిమా పాన్ ఇండియాలో రిలీజ్ అవుతోన్న సంగతి తెలిసిందే. ఈ సినిమాపై భారీ అంచనాలే ఉన్నాయి. ఇందులో ఆద్య పాత్రలో శ్రుతి హాసన్ కనిపించ బోతుంది. ఈ సినిమాతో భారీ బ్లాక్ బస్టర్ అందుకుని 2023 ని గ్రాండ్ గా ముగించబోతుందని ఆశలు పెట్టుకుంది. ఈ విషయంలో శ్రుతి హాసన్ చాలా లక్కీ అని చెప్పాలి. ఇలా ఏడాదిని ముగించే అవకాశం ఎవరికోగానీ దక్కదు. ఇప్పుడా లక్కీ ఛాన్స్ శ్రుతి చేతిలో ఉంది. మరి సలార్ ఎలాంటి టాక్ తో శ్రుతిహాసన్ సంతోషాన్ని రెట్టింపు చేస్తుందో చూడాలి.

# ఆ సీన్లు చూసి అమ్మా నాన్న ఫీలయ్యారు



యానిమల్ తో రణబీర్ కపూర్ కలలు గన్న పాన్ ఇండియా విజయం దక్కింది. ఈ చిత్రంతో అతడు 1000 కోట్ల క్లబ్ లో అడుగుపెట్టనున్నాడని ట్రేడ్ విశ్లేషిస్తోంది. యానిమల్తో రణబీర్ కపూర్ కలలు గన్న పాన్ ఇండియా విజయం దక్కింది. ఈ చిత్రంతో అతడు 1000 కోట్ల క్లబ్ లో అడుగుపెట్టనున్నాడని ట్రేడ్ విశ్లేషిస్తోంది. ఇదే సినిమాతో మరో అందాల నటి పేరు అంతే పాపులరైంది. ఈ చిత్రంలో రణబీర్ తో ఘాటైన బెడ్ రూమ్ సన్నివేశాల్లో జీవించిన త్రిప్తి డిమ్రీ గురించి యువతరం వాడి వేడిగా చర్చిస్తోంది. అంతేకాదు త్రిప్తి తదుపరి సందీప్ వంగా ప్రభాస్ తో తెరకెక్కించే భారీ చిత్రం 'స్పిరిట్'లో నటించనుందని కూడా ప్రచారం సాగుతోంది.

ఈ చిత్రంలో నటన త్రిప్తికి గొప్ప గుర్తింపు తెచ్చింది. సినిమాలో తన నటనకు నేషనల్ క్రష్గా పేరు తెచ్చుకుంది. కథానాయకుడితో తెర నిండుగా రంజైన ఇంటిమేట్ సీన్స్తో కళ్లు తిప్పుకోనివ్వని ట్రీటిచ్చిన త్రిప్తి తాజా ఇంటర్వ్యూలో తన తల్లిదండ్రుల గురించి ప్రస్థావిస్తూ.. వారు ఈ చిత్రాన్ని చూశారని, సన్నిహిత సన్నివేశాలను చూసి ఆశ్చర్యపోయారని వెల్లడించారు. అయితే వారిని కన్విన్స్ చేయడానికి సమయం పట్టిందని, తాను ఒక నటిగా తన పని తాను చేసినట్టు తెలిపానని అన్నారు.

త్రిప్తి తన గురించి తల్లిదండ్రులు ఎలా ఫీలయ్యారో చెప్పారు. "నా తల్లిదండ్రులు కొంచెం ఆశ్చర్యపోయారు. మేము ఎప్పుడూ ఇలాంటివి సినిమాల్లో చూడలేదు.. కానీ ఇలాంటివి చేసావేమిటి?" అని ఆశ్చర్యపోయారని తెలిపింది. అయితే ఆ సన్నివేశాన్ని అధిగమించడానికి వారికి సమయం పట్టింది. కానీ అవన్నీ నాకు చాలా మధురంగా అనిపించాయి. నువ్వు అలా చేసి ఉండకూడదు కానీ పర్వాలేదు... అని కూడా అమ్మా నాన్న అన్నారు. అమ్మా నాన్న అర్థం చేసుకున్నారు గనుక, మేము దీన్ని స్పష్టంగా అనుభవిస్తాం! అని త్రిప్తి న్యూస్ పోర్టల్తో అన్నారు. నేను ఏ తప్పు చేయడం లేదని వారికి చెప్పాను. ఇది నా పని.. నేను సౌకర్యవంతంగా.. సురక్షితంగా ఉన్నంత వరకు.. దానిలో నాకు ఎటువంటి సమస్య కనిపించదు. నేను 100 శాతం నటిగా ఉండాలి అంటే నేను పోషించే పాత్ర పట్ల నిజాయితీగా ఉండి అలా చేశాను అని కూడా త్రిప్తి అన్నారు. ఇంతకుముందు ఓ ఇంటర్వ్యూలో రణబీర్- దర్శకుడు సందీప్ సన్నిహిత సన్నివేశాలను చిత్రీకరిస్తున్నప్పుడు తాను సౌకర్యవంతంగా ఉండేలా చూసుకున్నారని త్రిప్తి వెల్లడించింది. షూటింగ్లో ఉన్నప్పుడు రణబీర్ తనను ఓకేనా అని అడిగేవాడని చెప్పింది. నేను బాగున్నానా లేదా అనేది వారు నన్ను అడుగుతూనే ఉన్నారు. సన్నివేశం చిత్రీకరణ సమయంలో దర్శకుడు, డిఓపి, నటీనటులు సహా ఐదుగురు కంటే ఎక్కువ మంది వ్యక్తులు లేరని కూడా వారు నిర్ధారించారు. సెట్లోకి మరెవరినీ అనుమతించలేదు.. అన్ని మానిటర్లు కూడా మూసివేశారు.. అని త్రిప్తి తెలిపింది. త్రిప్తి 2017లో 'పోస్టర్ బాయ్స్'తో తన నటనను ప్రారంభించింది. రొమాంటిక్ డ్రామా లైలా మజ్నులో తొలిసారి కథానాయికగా నటించింది. అయితే స్ట్రీమింగ్ ప్లాట్ఫామ్ నెట్ఫ్లిక్స్లో విడుదలైన 2020 చిత్రం 'బుల్ బుల్'లో తన పాత్రకు నటిగా మరింత గుర్తింపు పొందింది. అన్వితా దత్ దర్శకత్వం వహించిన సూపర్ నేచురల్ డ్రామా చిత్రం బుల్ బుల్.

PRINTER, PUBLISHER, EDITOR AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, Printed at MEGHA Printers, H.No.11-52, Indira Nagar, Siddipet - 502 103. E-mail: yadaardhavadhieditor@gmail.com
TEL TEL / 2023/ 85376 # 11-52, INDRA NAGAR, PRASHANTH NAGAR, SIDDIPET - 502 103. PUBLISHED FROM: HO # 1-3-183/40/46/29, GANDHI NAGAR, HYDERABAD - 500 080.